# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 228, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) గురువారం - 31 - అక్టోబర్ - 2024


## డేటా సేవల రంగంలో 300 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

- భారత్‌లో డేటా విప్లవం ద్వారా ఏపీకి 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు: మంత్రి నారా లోకేశ్
- ఐటీ సర్వ్ ఎలయెన్స్ సినర్జీ సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- ఏఐ సమర్థ వినియోగంతో పరిపాలనలో దీర్ఘకాల సమస్యలకు చెక్ పెట్టొచన్న మంత్రి
- రాజకీయాల్లో ఎత్తుపల్లాలు చూశానని వ్యాఖ్య
- తన స్థానాన్ని ప్రజలే నిర్ణయిస్తారన్న లోకేశ్
- ఆర్థికంగా స్థిరపడ్డాకే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు రాజకీయాల్లోకి రావాలని సూచన

అమరావతి : దైనందిన పాలనలో ఆర్టిఫి షియల్ ఇంటిలిజెన్స్ ను సమర్థవంతంగా వినియో గించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అంది ంచడమే తమ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎల క్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. లాస్ వేగాస్ లోని ఐటీ సర్వ్ అలయెన్స్ సినర్జీ సదస్సుకు విశిష్ట అతిథిగా హాజరైన లోకేశ్... ఫైర్ సైడ్ చాట్



లో పారిశ్రామికవేత్త రవి తొట్టెంపూడి అడిగిన ప్రశ్నలకు వివరణాత్మకంగా సమాధానాలిచ్చారు. 23 దేశాల నుంచి 2,300 మంది పారిశ్రామికవేత్తలు ఈ సదస్సులో పాల్గొన్నారు.


## ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అపోహలను నమ్మొద్దు: మంత్రి నాదెండ్ల



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల ను ఇస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది. ఇందులో భాగంగా ఈ నెల 29 నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల ఆన్ లైన్ బుకింగ్స్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. మిగతా 2లో..

## బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్.. ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు

హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్‌ల అమలుపై 'ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్'ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ వర్గాలకు కల్పించాల్సిన రిజరే వ్యషన్‌ల శాతంను నిర్ణయించడానికి వీలుగా సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం డాక్టర్ కె.కృష్ణ మూర్తి కేసులో, త్రిసభ్య ధర్మాసనం మిగతా 2లో..



## కాలుష్య కోరల్లో యమునా నది.. ఢిల్లీలో నీటి కొరత



న్యూఢిల్లీ : ఢిల్లీ వాసులను గాలి కాలుష్యంతోపాటు.. నీటి కొరత తీవ్ర ఇబ్బంది పెడుతోంది. నగరంలో యమునా నది కాలుష్యంతో నురగలు కక్కుతోన్న విషయం తెలిసిందే. ఫ్యాక్టరీల నుంచి విడుదలయ్యే వ్యర్థాలు, మురుగు నీటిని వదులుతుండటంతో యమునా నదిలో విష పూరితమైన తెల్లటి నురగ ప్రవ హిస్తోంది. నదిలో అమ్మోనియా సాంద్రత ప్రమాదకర స్థాయిలో పెరిగిపోయింది. మిగతా 2లో..

## స్పెయిన్‌లో మెరుపు వరదలు.. అనేక మంది మృతి.. కొట్టుకుపోయిన కార్లు



న్యూఢిల్లీ : స్పెయిన్ లో ఆకస్మిక వరదలు బీభత్సం సృష్టించాయి. మంగళవారం తూర్పు, దక్షిణ స్పెయిన్‌లో భారీ వర్షాలు కురిశాయి. కొన్ని ప్రాంతాల్లో కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే రికార్డు స్థాయిలో 12 అంగుళాల వర్షం కురిసింది. దీంతో అనేక ప్రాంతాలను మెరుపు వరదలు చుట్టుముట్టాయి. ఈ వరదలకు చాలా ప్రాంతాలు నదులను తలపించాయి. మిగతా 2లో..

## భారత్ లో బ్రిటన్ కింగ్ ఛార్లెస్ దంపతులు..!



న్యూఢిల్లీ : బ్రిటన్ రాజు కింగ్ ఛార్లెస్-3 సీక్రెట్ ట్రిప్ కోసమని భారత్ వచ్చారు. ఆయన సతీమణి క్వీన్ కెమిల్లా తో కలిసి కింగ్ ఛార్లెస్ ఇండియా వచ్చినట్లు నేషనల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అక్టోబరు 27 నుంచి వారిద్దరూ బెంగళూరులో ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడి ఓ వెల్‌నెస్ సెంటర్ లో చికిత్స తీసుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మిగతా 2లో..

## దీపావళి వేళ ఏపీలో మద్యం ధరలపై మందుబాబులకు శుభవార్త!



- ప్రభుత్వ మద్యం ధరలు తగ్గించే ఆలోచన చేస్తుందని చెప్పిన మంత్రి కొల్లు రవీంద్ర
- అనుమతి లేకుండా పబ్ లలో మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ
- మద్యం దుకాణాలలో ఎమ్మార్పీ కే మద్యం బాటిల్స్ అమ్మాలి

అమరావతి : ఏపీ ప్రభుత్వం మందుబాబులకు అదిరిపోయే శుభవార్త చెప్పింది. ఏపీలో నూతన మద్యం పాలసీ అమలు లోకి వచ్చిన నాటినుండి మిగతా..2లో

## సినిమాల్లో రాజమౌళి-వర్మ, రాజకీయాల్లో నేను-కేటీఆర్ : రేవంత్‌రెడ్డి



గతంలో ఒక సిద్ధాంతం.. ఒక పద్ధతి ఉండేదన్నారు. ప్రస్తుతం అలాంటివి ఏమీ లేవని, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలకు అసలు ఎలాంటి సిద్ధాంతాలూ లేవన్నారు. తమది జాతీయ పార్టీ అని.. దీంతో తమకు కొన్ని నిబంధనలు, కట్టుబాట్లు ఉన్నాయని రేవంత్‌రెడ్డి చెప్పారు.

హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో ఎవరికి ఉండే స్టయిల్ వారికి ఉంటుందన్నారు. అందరూ ఒకేలా రాజకీయాలు చేయరని చెప్పారు. %--%మీరు చూడండి.. సినిమాల్లో రాజమౌళిగారు ఒక రకంగా సినిమలు చేస్తారు.

- ప్రస్తుతం అలాంటివి ఏమీ లేవని, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలకు అసలు ఎలాంటి సిద్ధాంతాలూ లేవన్నారు
- ఆయన తెలంగాణ సమాజంపై 7 లక్షల కోట్ల రూపాయల అప్పులు పెట్టిపోయాయి
- రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగిలు బడ్జెట్‌లో ఉన్నదని మరి అప్పులు చేసి ఏం చేశారు
- ప్రస్తుతం ప్రజాస్వామ్యానికి వచ్చిన ఇబ్బంది ఏమీలేదని, రాజకీయంగానే కేటీఆర్ వంటివారికి ఇబ్బందులు ఉన్నాయి

2లో

## దీపం-2 పథకానికి రూ.2,684 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం



2లో

- దీపావళి కానుకగా అమల్లోకి సూపర్ సిక్స్ ఉచిత సిలిండర్ల పథకం
- మొదటి విడతకు అయ్యే ఖర్చు రూ.894 కోట్ల మొత్తాన్ని పెట్రోలియం సంస్థలకు అందజేసిన సీఎం చంద్రబాబు
- నిన్నటి నుంచి అమల్లోకి దీపం -2 పథకం
- 1వ తేదీన శ్రీకాకుళంలో పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం

## కావాలనే వాషింగ్టన్ పోస్టుకు దర్యాప్తు విషయాలు లీక్ చేశా



- మంగళవారం పార్లమెంట్ ప్యానెల్ ముందు ఆమె వాగ్మూలం ఇచ్చారు
- నిజ్జర్ హత్య కేసులో భారత ప్రభుత్వ అధికారుల ప్రమేయం ఉంది
- భారత్‌తో సహకారానికి తాము తీసుకొన్న చర్యలు కూడా అందులో ఉన్నాయి

## బీఆర్ఎస్‌కు ప్రజలు ఎప్పుడో రిటైర్‌మెంట్ ఇచ్చారు



ఆ పార్టీకి ప్రజలు ఎన్నడో రిటైర్‌మెంట్ ఇచ్చేశారని కామెంట్ చేశారు


ప్రజా సమస్యలపై గళమెత్తాల్సిన ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ నేడు ఫామ్‌హౌస్‌కే పరిమితం

రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధులను రేవంత్ సర్కార్ మళ్లిస్తుంది

## కడప జిల్లా నేతలకు జగన్ మార్క్ క్లాస్

2లో

- కడప జిల్లాలోనే ఈ రకమైన రాజకీయం ఏమిటి అన్నట్లుగా ఆయన నేతలకు క్లాస్
- కడప జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డిని పార్టీ నడిపిస్తున్న తీరు మీద జగన్ ప్రశ్నించారు
- జమ్మలమడుగులో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డిల మధ్య పోరుని జగన్ సర్దుబాటు చేశారు
- మొత్తం మీద చూస్తే బలమైన కడపలో వైసీపీ ఎందుకు డీలా పడింది అన్నది జగన్ ఆరా తీస్తున్నారు



# నంద్యాల ఐఎంపిఎల్ డిపోలో నూతన హమాలీలను చేర్చుకోవాలి

సిపిఐ (యం యల్) లిబరేషన్ పార్టీజిల్లా నాయకుడు గాలి రవిరాజ్



నంద్యాల మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల జిల్లాకు చెందిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ నందు నూతనంగా హామాలిలను చేర్చుకోవాలని 36మందికి పర్మిషన్ 2017లో వచ్చిన ఇక్కడి అధికారులు వాటిని పూర్తి చేయకుండా వున్న వారితోనే గొడ్డు చాకిరి చేయిస్తున్నారని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ ఆరోపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లో కొత్త వారిని తీసుకోవాలంటే లక్షల వరకు డిమాండ్ చేస్తున్నారని వారు ఆరోపించారు.హమాళీలు తక్కువగా వున్నారని బుజంతో చేయవలసిన పనులను యంత్రాలా ద్వారా చేయిస్తూ రూల్స్ కు వ్యతిరేకంగా పనులు చేయిస్తున్నారని అసలు 2017లో 36 మందికి పర్మిషన్ వచ్చిన ఎందుకు తీసుకోలేదని వారు అధికారులను సూటిగా ప్రశ్నించారు.కనీసం అక్కడ డియం ను నియమించక పోవడం అధికారుల నిర్లక్ష్యనికి నిద్రర్శనమన్నారు.ఇక్కడ కర్నూల్ జిల్లా కు చెందిన వారే హామాలిలుగా వున్నారే తప్ప నంద్యాల జిల్లా కు చెందిన వారిని ఎందుకు నియమించడం లేదని వారు అధికారులను ప్రశ్నించారు.ప్రతి డిపోలో హమాళీలు మ్యాన్ పవర్ లో 24%తక్కువగా వున్న ఎందుకు నియమించడం లేదని వారు ప్రశ్నించారు. ఇకనైనా అధికారులకు చిత్తశుద్ధి ఉంటే హమాలీలకు అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఇకనైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని కాళీలను పూర్తి చెయ్యాలని వారు కోరారు. లేని యెడల కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

## విజయవాడ నగర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర





స్టేట్ బ్యూరో- కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్) : నగర ప్రజలకు దీపావళి సందర్భంగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి కమిషనర్ ధ్యానచంద్ర. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు పాటిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకొని దీపావళి పండుగను సురక్షితంగా, హరిత బాణసంచా కాల్చుకోవాలని, వాతావరణ కాలుష్యాన్ని కాపాడాలని సూచించారు. టపాసులు కాల్చుకునే సమయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలందరూ సంతోషకరంగా దీపావళి పండుగను జరుపుకోవాలని బుధవారం నాడు విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

## ఏపీజే అబ్దుల్ కలాం జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలలో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి పురస్కరించుకొనిముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డా”షేక్. ఇస్మాయిల్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ నాయక్ గారి అధ్యక్షతన ముఖ్య అతిథులుగా విచ్చేసిన యర్రగొండపాలెం మండల ఎంఈఓ 1 ఆంజనేయులు గారు ఎంఈఓ 2 మల్లు నాయక్ గారు విద్యార్థులకు కలాం గారి జీవిత చరిత్ర గురించి ప్రసంగించిన అనంతరం వారి చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది..ఈ కార్యక్రమంలోముస్లిం మత పెద్దలు మౌలానా జుబేర్, షేక్ సత్తార్, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ ఇలియాజ్,

## మూలగుంటపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): సింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామంలో ఈరోజు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులతో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎంఏఓ మాట్లాడుతూ వ్యవసాయశాఖలో అమలు చేస్తున్న పధకాలు గురుంచి మరియు పంటల భీమా పధకం గురుంచి రైతులకు వివరించినారు. రబీ సీజన్ 2024 లో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన క్రింద శనగ, మినుము, వరి, ఎండుమిరప ఇన్సూరెన్సు క్రింద కవర్ అవుతాయి అని తెలియజేసినారు. రైతులు పంటలకు భీమా చేయించుకోవాలిని తెలియజేసినారు. వరి పంటకు డిసెంబర్ 31 వరకు భీమా చెల్లించుకోవవచ్చు. రబీ పంట కాలం లో సాగు చేసే పంటలకు మాత్రమే ఇన్సూరెన్సు ప్రీమియం చెల్లించాలని తెలియజేసినారు. రబీ లో వేసిన పంటలను తప్పనిసరిగా ఈ పంట లో నమోదు చేయించుకోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు, వెటర్నరీ సిబ్బంది, సి ఆర్ పి - వెంకటరవణమ్మ (ప్రకృతి వ్యవసాయం ), రైతులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కర్యాలయంలో నాగబాబు జన్మదిన వేడుకలు





కాకినాడ, జిల్లా ప్రతినిధి - ఆనంద్ దక్షణ మూర్తి (శుభోదయం న్యూస్): ఈరోజు శ్రీ కొణిదెల నాగబాబు గారి పుట్టినరోజు సంధర్భంగా కాకినాడ సిటీ కమిటీ జనసేనా పార్టీ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు అందరూ కలిసి శ్రీ కొణిదెల నాగబాబు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిపారు.

## దీపావళి ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలి దారపనేని చంద్రశేఖర్ (మాజీ ఏఎంసీ చైర్మన్ కనిగిరి)



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిని చీల్చడం, వెలుగులు నింపడం దీపావళి సారాంశమని, రాక్షసుడైన నరకాసురుని వధించి, వెలుగు రేఖలతో అంబరాన్ని తాకేలా ప్రజలు సంబరాలు జరుపుకుంటారని పేర్కొన్నారు. ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని, ప్రమిదలతో పెట్టే దీపాల వెలుగులో ఇంటిల్లపాది సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రతి ఇంట లక్ష్మీదేవి పూజతో లక్ష్మీదేవి కరుణ కటాక్షములు సిద్ధిస్తాయని దారపనేని ఆకాంక్షించారు.

## బాణాసంచా షాపుల వారు జాగ్రత్తలు పాటించాలి- ఎస్సై టి కిషోర్ బాబు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): బాణాసంచా అమ్మే షాపుల వారు తప్పనిసరిగా నియమ నిబంధన పాటించాలని కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ ఎస్సై టి కిషోర్ బాబు షాపుల వారిని ఆదేశించారు. పట్టణంలో టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసిన ఆర్ అండ్ బి గ్రౌండ్ ను బుధవారం ఎస్సై టి కిషోర్ బాబు గారు సందర్శించి, షాపుల్లోఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క షాపులో డ్రమ్ములో వాటర్,ఫైర్ సిలిండర్, ఇసుక తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఫైర్ నియమ నిబంధనలో పాటించని షాపులపై తగు చర్య తీసుకుంటామని హెచ్చరించారు. బాణాసంచా విక్రయించే ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నాటకరంగంలో చరితార్థుడు గుర్రం చెన్నారెడ్డి

- 28వ వర్ధంతి సందర్భంగా..



రెంటచింతల, మండల రిపోర్టర్ - పల్నూరి శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): పల్నాటి కవిగా, రంగస్థల నటుడిగా రాణించి కళామతల్లి ముద్దుబిడ్డడిగా ప్రముఖులచే సన్మానాలు, సత్కారాలు, ప్రశంసలు అందుకుని చరితార్థుడైన రెంటచింతల వాసి గుర్రం చెన్నారెడ్డి 28వ వర్ధంతిని నవంబర్ 1వ తేదీన రెంటచింతలలో ఘనంగా నిర్వహించనున్నారు. జీవన వృత్తిలో భాగంగా ఇరిగేషన్ శాఖలో పనిచేసినా నాటక రంగంపై మక్కువతో ఆయన రంగస్థలాన్ని ప్రవృత్తిగా ఎంచుకొని వివిధ రచనలు, పద్యాలు, చారిత్రక నాటక ప్రదర్శనలు నిర్వహించి కళాకారునిగా రాణించి ప్రశంసలు పొందారు. కళాకారుడిగా మాయల ఫకీర్, క్రైస్తవ నాటికలో బరబ్బాస్ గా, చారిత్రక నాటక ప్రదర్శనల్లో నర్సింగరాజు వంటి విభిన్న పాత్రలు పోషించి మెప్పించారు. కవిగా నవోదయం, చేజారిన స్వర్గం, అరణ్యవాసి, మగ్దాల మరియ, జేసు బరబ్బాస్, రక్తాభిషేకం వంటి అనేక రచనలు చేసి రచయితగా పేరొందారు. కళాకారుడికి గుర్తింపుగా 1987 మార్చి 30న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన ఉగాది సమ్మేళన కార్యక్రమంలో ఆయనను నాటి ముఖ్యమంత్రి, ప్రముఖ నటుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు శాలువా కప్పి సత్కరించటం గొప్ప విషయం. 1995లో జ్యోతిర్మయి కళా సంస్థ ఆయనను కళామూర్తి బిరుదుతో గౌరవించింది. నాలుగు దశాబ్దాల పాటు కవిగా, రంగస్థల కళాకారునిగా విశేష నాటక ప్రదర్శనలతో నాడు రాష్ట్రవ్యాప్తంగా పలువురి ప్రశంసలతో పాటు, రజిత, బంగారు పతకాలు అందుకుని చరితార్థుడైన గుర్రం చెన్నారెడ్డి 1996 నవంబర్ 1వ తేదీన రెంటచింతలలోని స్వగృహంలో తనువు చాలించి కళామతల్లి ఒడిలో శాశ్వతంగా సేద తీరారు. నాటక రంగానికి విశేష సేవలు అందించిన ఆయన మరణం భౌతికంగా నాటక రంగానికి విషాదమే అయినా ఆయన కలం నుండి చేజారిన కవితలు, పద్య రచనలు, నాటక ప్రదర్శనలతో కళాకారుల, నాటక రంగ ప్రియుల మదిలో సదా సజీవుడే.

## పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన వ్యవసాయ అధికారులు



నంద్యాల మండల రిపోర్టర్ మోహన్ ( శుభోదయం న్యూస్): మండల పరిధిలోని పులిమద్ది మరియు భీమవరం గ్రామాల లో మండల వ్యవసాయ అధికారి ఇ. ప్రసాద రావు ఆధ్వర్యములో పొలంపిలుస్తోంది కార్యక్రమము నిర్వహించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం అమలు పరుస్తున్న పథకాలు గురించి వివరించారు.అలాగే ప్రస్తుతం సాగులో ఉన్న వరి పంటలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు మరియు సస్యరక్షణ చర్యల గురించి వివరించడం జరిగింది.ప్రస్తుతం వరి పంట గింజ కట్టే దశలో ఉన్నదని ప్రస్తుత వాతావరణ పరిస్థితుల లో వరి పంటను అగ్గితెగులు మరియు మాని పండు తెగులు ఆశించే



అవకాశం ఉన్నదని వీటి నివారణకు ట్రిసైక్లోజోల్ 0.6 గ్రా ఒక లీటరు నీటికి మరియు కార్బండిజం 1 గ్రా ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, అలాగే పొగాగు పంటలో ఆకుమచ్చ తెగులు నివారణకు థాయో ఫినేట్ మిథైల్ 1.5 గ్రా లీటరు నీటికి , అలాగే లద్దె పురుగు నివారణకు ఇమామెక్టిన్ న బెంజోయేట్ 0.5 గ్రా/లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం, వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీలో సాగు అయిన జొన్న ,మినుము మరియు శెనగ పంటలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు.జొన్న పంటలో కత్తెరపురుగు నివారణకు సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలని అందుకు గాను ఎకరాకు 5-6 లింగాకర్షక బట్టలు ఏర్పాటు చెయ్యాలని పొలంలో అక్కడక్కడ పక్షి స్థావరాలు ఏర్పాటు చేయాలని తెలియచేసారు. పురుగు ఉధృతి అధికంగా ఉన్నచో ఇమా మెక్టిన్ బెంజాయేట్ 0.5 గ్రా/ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలని సూచించడం జరిగింది. అలాగే మినుము మరియు శెనగ పంటలలో విత్తనం వేసే ముందు ట్రైకో డెర్మా విరిడి 8 గ్రా /ఒక కేజీ విత్తనం కు విత్తనశుద్ధి చేస్కొని విత్తుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మనిమోహన్ రెడ్డి, రైతు సేవ కేంద్రం సిబ్బంది సురేష్ రెడ్డి ,కావ్య మరియు పులిమద్ధి మరియు భీమవరం గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి హై స్కూల్ నందు ఘనంగా ముందస్తు దీపావళి సంబరాలు




సిద్దవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్) : స్థానిక శ్రీ సాయి హై స్కూల నందు ముందస్తు దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పోలు



వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పిల్లలకు దీపావళి పండుగ విశిష్టత ను తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పిల్లలకు దీపావళి పండుగ అంటే చాలా ఇష్టం అని, అయితే టపాసులు కాల్చేటప్పుడు పెద్దల సమక్షంలో జాగ్రత్తలు తీసుకొని పండుగను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.పాఠశాల ప్రిన్సిపల్ రేవతిదేవి పిల్లలతో టపాసులు కాల్పించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి పదవి విరమణ తప్పనిసరి కడప ఆర్డీవో, జాన్ ఎర్విన్ పాలవర్తి




సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): సిద్ధవటం మండల తాసిల్దార్, మురా షావలి ఉద్యోగ పదవి విరమణ సందర్భంగా మండల 0పరిధిలోని పోలీస్ పటాలయం, కోదండరామ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప ఆర్డీవో జాన్, ఏర్విన్,పాలవర్తి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ తప్పనిసరి అని



మండల తాసిల్దార్ మురా షావలి విధి నిర్వహణ లో భాగంగా ఒక బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆయన పది విరమణ చేసిన ఆయన సేవలు రెవెన్యూ శాఖకు ఎల్లవేళలా ఉండాలని ఆయన తెలియజేశారు రెవిన్యూ శాఖలో పనిచేసే ఉద్యోగులకు ఎన్నో ఆటంకాలు వస్తూ ఉంటాయని అలాంటివి ఎవరు ఏమి పట్టించుకోకూడదని ఆయన అన్నారు నిర్భయంగా ప్రజల కోసం నిరంతరం పనిచేయాలని మండల తాసిల్దార్ పై ఎన్నో ఫిర్యాదులు వచ్చాయని రెవెన్యూ శాఖలో ఇలాంటి ఫిర్యాదులు మామూలే అని విచారణ చేస్తే అక్కడ ఏమీ ఉండదని విధి నిర్వహణలో భాగంగా అంకితభావంతో పనిచేసిన తాసిల్దార్ కు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఏవో, శంకరయ్య ,ఫారెస్ట్ అధికారులు,ప్రసాద్, కళావతి మండల ఎస్సై చిరంజీవి, పలు మండలాల తాసిల్దార్లు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవీ విరమణ




విశాఖపట్నం జిల్లా (శుభోదయం న్యూస్) : వెలంపేట బీఎస్ఎన్ఎల్ ఆఫీసులో శ్రీ ఆచంట వీర రాజశేఖర్ గారు విశాఖపట్నం జిల్లా వేలంపేట బీఎస్ఎన్ఎల్ కార్యాలయం లో జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ గా చేసి ఇవాళ రిటైయర్ అయ్యారు.అయ్యన 26/12/1983 లో టెక్నీషియన్ గా బీఎస్ఎన్ఎల్ లో చేరారు .అలా అయ్యన సమస్థలో పేరు ప్రఖ్యాతలు పొంది ఇవాళ జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ గా పదవీ విరమణ పొందారు. అయ్యన పదవీ విరమణ సంధర్భంగా బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు అందరూ అయ్యానని మరియు ఆయన ధర్మ పత్నీ అయ్యిన శ్రీమతి ఆచంట లక్ష్మి భవాని గారికి సన్మానం చేసి ఎంతో అభినందించారు.

# పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా "క్యాండిల్ ర్యాలీ"

## - విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత



స్టేట్ బ్యూరో- కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్) : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విజయనగరం పట్టణం మూడు లాంతర్ల జంక్షన్ నుండి కోట జంక్షను వరకు జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో "క్యాండిల్ ర్యాలీ"ని అక్టోబరు 30న నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ముఖ్య అతిధిగా హాజరై, "క్యాండిల్ ర్యాలీ"ని ప్రారంభించారు. పట్టణంలోని మూడు లాంతర్ల జంక్షను నుండి కోట జంక్షను వరకు నిర్వహించిన ర్యాలీలో పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొని, పోలీసు అమరవీరుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాలకు ముగింపు పలికారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత మాట్లాడుతూ - పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఓపెన్ హౌస్, ర్యాలీలు, వ్యాస రచన, వక్తృత్వ పోటీలను, రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంప్లు నిర్వహించామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విధులు నిర్వహిస్తూ అనేక మంది పోలీసులు తమ ప్రాణాలను సైతం కోల్పోయారన్నారు. ఉమ్మడి జిల్లాలో ఐదుగురు పోలీసు అధికారులు అంతర్గత భద్రతను పరిరక్షిస్తూ అమరులయ్యారని, వారు భౌతికంగా నేడు మన మధ్య లేకున్నా, ప్రజల గుండెల్లో జీవించే ఉన్నారని జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు/సిబ్బంది, పోలీసు పిల్లలు, స్కూలు/కళాశాల విద్యార్థులకు మూడు కేటగిరీలుగా విభజించి, వ్యాస రచన, వక్తృత్వ పోటీలను వేరు వేరుగా నిర్వహించి, విజేతలుగా నిలిచిన వారికి జిల్లా అదనపు ఎస్పీ శ్రీమతి పి.సౌమ్యలత మరియు ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు లు ప్రోత్సాహక నగదు బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేసారు.వక్తృత్వ పోటీల్లో పోలీసు విభాగంలో (1) విజయనగరం ట్రాఫిక్ కానిస్టేబుల్ కె.బ్రమేష్ (2) నెల్లిమర్ల హెడ్ కానిస్టేబుల్ పి.దామోదరరావు (3) తెర్లాం హెడ్ కానిస్టేబులు జి.జనార్ధన్ మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. అదే విధంగా కళాశాలలు/స్కూల్స్ విభాగంలో పోలీసు సంక్షేమ పాఠశాలలో చదువుతున్న ఎస్.ఓంకార్, వి.నమ్యశ్రీ, ఎస్.వైష్ణవి మొదటి మూడు స్థానాలు సాధించారు. పోలీసు చిల్డ్రన్స్ విభాగంలో కె.రోహిత్ శ్రీనివాస్, టి.పూర్ణచంద్రిక, జె.అశోక్ కుమార్ విజేతలుగా నిలిచారు.వ్యాస రచన పోటీల్లో పోలీసు ఉద్యోగుల విభాగంలో (1) తెర్లాం హెడ్ కానిస్టేబులు జి.జనార్ధన్, (2) నెల్లిమర్ల హెడ్ కానిస్టేబుల్ పి.దామోదరరావు (3) విజయనగరం ట్రాఫిక్ కానిస్టేబుల్ కె.బ్రమేష్ మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. స్కూల్స్/కళాశాలల విభాగంలో (1) దాసన్నపేట గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని బి. పావని (2) పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎం.కౌశిక (3) సంతకవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని డి.సునీత విజేతలుగా నిలిచారు. పోలీసు చిల్డ్రన్స్ విభాగంలో టి.పూర్ణచంద్రిక, పి.నిహారిక, కె.సూర్య సృజన్ విజేతలుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, విజయనగరం ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, సిఐలు ఎస్.శ్రీనివాస్, టీ.శ్రీనివాసరావు, సూరి నాయుడు, ఈ.నర్సింహ మూర్తి, ఆర్ఐలు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, శ్రీనివాసరావు, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలి శాసనసభ్యులు తాటిపర్తి చంద్ర శేఖర్



ఎర్రగొండపాలెం ఇంచార్జి కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్) : వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని శాసనసభ్యులు తాటిపర్తి చంద్ర శేఖర్ ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజల అందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు.దీపావళి సందర్భంగా తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని శాసనసభ్యులు తాటిపర్తి చంద్ర శేఖర్ ఆకాంక్షించారు.

## ప్రకాశం జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కొలిపర్తి మారుతీ రావు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా ప్రజలకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు, జిల్లా ఆర్యవైశ్యులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య యువజన విభాగం అధ్యక్షులు కొలిపర్తి మారుతీ రావు. చీకటిని చీల్చడం, వెలుగులు నింపడం దీపావళి సారాంశమని, రాక్షసుడైన నరకాసురుని వధించి, వెలుగు రేఖలతో అంబరాన్ని తాకేలా ప్రజలు సంబరాలు జరుపుకుంటారని పేర్కొన్నారు. ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని, ప్రమిదలతో పెట్టే దీపాల వెలుగులో ఇంటిల్లపాది సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రతి ఇంట లక్ష్మీదేవి పూజతో లక్ష్మీదేవి కరుణ కటాక్షములు సిద్ధిస్తాయన కొలిపర్తి ఆకాంక్షించారు.

## ప్రకాశం జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సరాబు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా ప్రజలకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు, రాష్ట్ర ఆర్యవైశ్యులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య యువజన విభాగాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సరాబు చంద్ర మోహన్ రావు.చీకటిని చీల్చడం, వెలుగులు నింపడం దీపావళి సారాంశమని, రాక్షసుడైన నరకాసురుని వధించి, వెలుగు రేఖలతో అంబరాన్ని తాకేలా ప్రజలు సంబరాలు జరుపుకుంటారని పేర్కొన్నారు. ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని, ప్రమిదలతో పెట్టే దీపాల వెలుగులో ఇంటిల్లపాది సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రతి ఇంట లక్ష్మీదేవి పూజతో లక్ష్మీదేవి కరుణ కటాక్షములు సిద్ధిస్తాయన సరాబు ఆకాంక్షించారు.

## టీసీల్ కంపెనీ లో దీవాలి సంబరాలు






తిరుపతి జిల్లా (శుభోదయం న్యూస్) : ఏర్పేడు మండలం వికృత మాల గ్రామంలో ఉన్న కంపెనీ లో బుధవారం రోజు ముందస్తు దీపావళి సంబరాలు జరుపుకున్నారు. కంపెనీ లోని అందరు పట్టు వస్త్రాలు దరించి గౌరీ దేవి ఫొటోస్ పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాము వాడుతున్నా వస్తువులకు పూజలు చేసారు ఈ కార్యక్రమంలో ప్లాంట్ హెడ్ రాబ్ కంపెనీ మేనేజమెంట్ టీమ్ ఎంప్లాయిస్ అందరు పాల్గొన్నారు

## పామూరు పట్టణ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన పందిటి హరీష్



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్ ):పామూరు ప్రజలకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఆర్యవైశ్యులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య ప్రముఖులు టిడిపి యువ నాయకులు పందిటి హరీష్, సోమిశెట్టి శ్రీనివాసులు.చీకటిని చీల్చడం, వెలుగులు నింపడం దీపావళి సారాంశమని, రాక్షసుడైన నరకాసురుని వధించి, వెలుగు రేఖలతో అంబరాన్ని తాకేలా ప్రజలు సంబరాలు జరుపుకుంటారని పేర్కొన్నారు. ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని, ప్రమిదలతో పెట్టే దీపాల వెలుగులో ఇంటిల్లపాది సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రతి ఇంట లక్ష్మీదేవి పూజతో లక్ష్మీదేవి కరుణ కటాక్షములు సిద్ధిస్తాయన వారు ఆకాంక్షించారు.

## మోత్కూర్ గ్రామంలో హైమాస్ట్ లైట్లా ఏర్పాటు



దోమ, (శుభోదయం న్యూస్ ): దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామం లో స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నిధులతో గ్రామంలో ప్రధాన చౌరస్తా పండగల సాయన్న వివేకానంద విగ్రహాల దగ్గర హైమాస్ట్ వీధిలైట్లను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అడిగిన వెంబడే వీధి దీపాలకు తమ నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యేకు మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మురళీధర్ రెడ్డి, రామకృష్ణ ధనేశ్వర్, గ్రామ కమిటీ అధ్యక్షులు కొత్తపేట ఆనంద్, పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్ బ్యాగరీ శ్రీనివాస్, డాక్టర్ సారంగి, సెక్రెటరీ రవీందర్ రెడ్డి,రాములు, గుర్రప్ప, ఖాదీర్, గడ్డల వెంకటయ్య,రాఘవేందర్ రెడ్డి, గోపాల్, రిపోటర్ కృష్ణ,విజయ్, వెంకటయ్య, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన నగరపాలక అధ్యక్షుడు



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): హైదరాబాద్ లో బుధవారం రోజున గాంధీభవన్ లో పెద్దల ఆశీస్సులతో మరియు ముఖ్య నాయకుల ఆశీస్సులతోతెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని కలిసి సముచిత స్థానం కల్పించాలని వినతి పత్రం ఇచ్చి కోరిన కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ గారు.

## కుక్కల దాడిలో గాయపడ్డ బాలున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) రామగుండం పట్టణంలోని టెంపుల్ రోడ్ లో వీధి కుక్కల దాడిలో గాయపడి గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సయ్యద్ హమీద్ చిన్న కుమారుడైన సయ్యధ్ ఆయమాన్ (3) తీవ్రమైన గాయాలు కావడంతో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరమర్శించారు. గాయపడ్డ బాలుని ఆరోగ్య పరిస్థితి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే గారి వెంట డిప్యూటీ మేయర్ మేడిపల్లి అభిషేక రావు రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ మైనార్టీ శాఖ అధ్యక్షులు ఎండి అధారుద్దీన్ తదితరులు ఉన్నారు.

## గోదావరిఖని మ్యూజికల్ బ్యాండ్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభోత్సవం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) గోదావరిఖని పట్టణంలో స్థానిక మేదరి బస్తీ లో గోదావరిఖని మ్యూజికల్ బాస్ బ్యాండ్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ లీడర్ మహంకాళి స్వామి హాజరై కార్యాలయం ప్రారంభించారు. అనంతరం కార్యక్రమంలోపాల్గొన్నవారు నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకోవడం జరిగింది గౌరవఅధ్యక్షులుగా మహంకాళి స్వామి అధ్యక్షులు సిహెచ్ సదానందం ఉపాధ్యక్షులు ఎండి అర్ పాషా ప్రధాన కార్యదర్శి ఎండి మోదీ న్ సహాయ కార్యదర్శి ఎండి మమ్మద్ కోశాధికారి సతీష్ సహాయ కార్యదర్శి ఏం డి రఫీ లాల్ మహమ్మద్ కార్యవర్గ సభ్యులు ఎండి షర్బుద్ధి ఎండి పరి ద్ ఎండి రాజ్ మహమ్మద్ సిహెచ్ శంకర్ సిహెచ్ గట్టయ్య ఏం వేణు ఎండి సర్వర్ ఎండి సోహెబ్ బసాన్ ఎండి అస్ంఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గట్ల రమేష్ ఎండి ముస్తఫా 42 డివిజన్ కార్పొరేటర్ బాల రాజ్ కుమార్ దూళికట్ట సతీష్ దశరథం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అందె సదానందం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,((శుభోదయం న్యూస్ ): తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గం లోపద్మశాలి ప్రముఖులు ప్రఖ్యాత కళామా తల్లి ముద్దుబిడ్డ నాకుఆత్మీయ నేస్తం శ్రీ అందె సదానందం గారిని తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు గా నియమిస్తూ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుంది పెద్దపల్లి జిల్లాలో పద్మశాలి జాతి చైతన్యం కోసం శ్రేయస్సు కోసం ప్రగతి కోసం హక్కుల సాధన కోసం ప్రభుత్వం నుంచి రావలసిన పథకాల కోసం నిరంతరం కృషి చేయాలని అధ్యక్షులు పేర్కొన్నారు.అని ఆశిస్తూ మీకు హృదయ పూర్వక అభినందనలు శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ నియమకానికి కృషి చేసిన తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షులు రాపోలు వీర మోహన్ కు రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు అందె సదానందం కృతజ్ఞతలు తెలియజేసినారు.

## మొండి బకాయిలను వసూలు చేసిన నగరపాలక సంస్థ



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్ ):పేరుకుపోయిన ఆస్తి పన్ను బకాయిలను సిందూర ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం బుధవారం చెల్లించింది. జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఆదేశాల మేరకు పది మంది ఆస్తి పన్ను మొండి బకాయదారులకు రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం రామగుండం తహసీల్దార్ నోటీసులు జారీ చేశారు. నోటీసులకు స్పందించిన సింధూర ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం తహసీల్దార్ కుమారస్వామి సమక్షంలో రామగుండం నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులకు రూ. 20,94,777.00 చెక్కు అందజేసింది. రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ రాజలింగు, సూపరిండెంట్ ఆంజనేయులు,ఆర్ ఐ లు శంకర్ రావు,కరుణాకర్ రావు సింధూర ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధి నుండి చెక్కు స్వీకరించారు. ఆస్తుల జప్తుల బారిన పడకుండా సకాలంలో పన్నులు చెల్లించి నగర పాలక సంస్థకు సహకరించాలని మునిసిపల్ రెవిన్యూ అధికారులు కోరారు.

## రుడాతో వేగంగా పట్టణ అభివృద్ధి
## కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పోరండ్ల శారద



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్ ): రామగుండం నగరపాలక సంస్థతోపాటు పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలు 198 గ్రాములు రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (రూడా) ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి జీవో నెంబర్ 165 జారీ చేశారు. రుడా ఏర్పటు తో సమగ్రంగా అభివృద్ధి సాధిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు 38వ డివిజన్ బీసీ సెల్ మహిళా ప్రెసిడెంట్ పోరండ్ల శారద ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పోరండ్ల శారద మాట్లాడుతూ రుణ ఏర్పాటు వలన ఈ ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి సాధించేందుకు దోహదపడుతుందన్నారు. పారిశ్రామికంగా మరింత అభివృద్ధి సాధించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు.పట్టువదలని విక్రమార్కుడిలా రామగుండం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ పనిచేస్తున్నారని అన్నారు.రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విజ్ఞప్తిపై స్పందించి రూడా ఏర్పాటుకు జీవో జారిచేసిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రాష్ట్ర ఐటీ మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, 38వ డివిజన్ బీసీ సెల్ మహిళ ప్రెసిడెంట్ పోరండ్ల శారద అభినందనలు తెలిపారు.

## శానిటరీ సూపర్వైజర్ కే. రాఘవ నవ కిషోర్ కి పదవీ విరమణ



స్టేట్ బ్యూరో- కోటేశ్వరరావు(శుభోదయం న్యూస్ ): విజయవాడ నగరపాలక సంస్థలు సానిటరీ సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న కే. రాఘవ నవ కిషోర్ కి విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని సమావేశపు హాల్లో పదవి విరమణ వేడుకలను ప్రజారోగ్య విభాగం




నిర్వహించారు. అక్టోబర్ 31, 2024 సెలవు దినము కావున అక్టోబర్ 30, 2024 న సీఎంహెచ్ డాక్టర్ సురేష్ బాబు అధ్యక్షతన అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్ అతిధిగా సభను నిర్వహించి వారికి వీడ్కోలు పలికారు. ఈ సభలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ రామకోటేశ్వరరావు, డాక్టర్ బాబు శ్రీనివాస్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి ఎస్ సోమశేఖర్ రెడ్డి, బయాలజిస్ట్ సూర్య నాయక్, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఏపిఎంఈఎస్ఎ సెక్రటరీ మరియు హెల్త్ సెక్షన్స్ సంబంధించిన మినిస్ట్రీస్ స్టాఫ్ సూపరింటెండెంట్, మేస్త్రీలు సెక్రటరీలు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొని వీడ్కోలు పలికిరు.

## సాంప్రదాయ నూనె దీపాలను మరియు దాని ప్రాముఖ్యత



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): దీపావళి సందర్భంగా, గండిపేటలోని చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లోని చైతన్య పరివృత మరియు చైతన్య సృజన క్లబ్లు రెండూ కలిసి నూనె దీపాలను తయారీ మరియు వాటి ప్రాముఖ్యత వివరిస్తూ మూడురోజుల కార్యశాల ను నిర్వహించారు. ఈ సందర్భంగా సీబీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సీవీ నరసింహులు మాట్లాడుతూ దీపావళి వంటి పండుగల సమయంలో సంప్రదాయ నూనె దీపాలను వెలిగించడంలోని ప్రాముఖ్యతను, చీకటిపై కాంతి, అజ్ఞానంపై జ్ఞానం, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా మనం దీపాలను వెలుగిస్తాము అని తెలిపారు. శతాబ్దాలుగా భారతీయ సంస్కృతిలో దియాలు అంతర్భాగంగా ఉన్నాయి. అవి సానుకూలత మరియు శుభప్రదానికి చిహ్నాలు, అదృష్టాన్ని ఆకర్షిస్తాయని మరియు ప్రతికూల శక్తిని దూరం చేస్తాయని నమ్ముతారు.చైతన్య పరివృత కన్వీనర్ ఇ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సాంప్రదాయక మట్టి దీపాలు, ప్రతి ఒక్కటి క్లిష్టమైన డిజైన్లు మరియు స్పష్టమైన రంగులతో వివిధ దీపాలను ప్రదర్శించారు అని తెలిపారు. చైతన్య సృజన క్లబ్ కన్వీనర్ శ్రీమతి. ఎ. సత్యవతి మాట్లాడుతూ దీపాల వెలుగు మనస్సుతో కూడిన ఆచారాలను ప్రోత్సహిస్తుందని మరియు మానసిక ప్రశాంతతను అందించే ఆధ్యాత్మిక అభ్యాసాలకు తిరిగి రావడాన్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు. పర్యావరణ అనుకూల వేడుకలను ప్రోత్సహిస్తూ క్లబ్ సభ్యులు తమ కళాత్మక నైపుణ్యాలను ప్రదర్శించారు. వర్క్షాప్ తర్వాత క్లబ్ సభ్యులు సిబ్బందికి మరియు విద్యార్థులకు వివిధ దీపాలను విక్రయించారు. ఈ విక్రయంలో కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు వివిధ దీపాలను ఖరీదు చేశారు. క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఈ ఆదాయం ను భవిష్యత్ లో జరిగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య పరివృత క్లబ్ స్టూడెంట్ కోఆర్డినేటర్ బి కుసుమిత, చైతన్య సృజన క్లబ్ స్టూడెంట్ కోఆర్డినేటర్ పెద్ది ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## యువ ఆరవ్ క్లబ్ ఆరంభం

హైదరాబాద్, (శుభోదయం న్యూస్): సిబిఐటిలో ఈ రోజు సివిల్ సర్వీసెస్ ఔత్సాహికులు కోసం యువ ఆరవ్ క్లబ్ ఆరంభం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరవనీయమైన ముఖ్య అతిథి మరియు సివిల్ సర్వీసెస్ అభ్యర్థులకు ప్రముఖ మెంటర్ శ్రీమతి బాల లత గారు ఈ క్లబ్ ను ప్రారంభించారు. ఈ శ్రీ లతా గారు ప్రసంగిస్తూ యూ పి ఎస్ సి పరీక్షల సన్నద్ధత కోసం విద్యార్థులకు వివిధ మార్గదర్శకత్వం గురుంచి వివరించారు. తన ప్రసంగంలో, శ్రీమతి బాల లత అంకితభావం, క్రమశిక్షణతో కూడిన అధ్యయనం మరియు దేశంలోని అత్యంత సవాలుతో కూడిన పరీక్షలలో ఒకదానిలో విజయం సాధించడానికి బలమైన మద్దతు వ్యవస్థ యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఆమె విలువైన అంతర్దృష్టులు మరియు వ్యూహాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ స్టూడెంట్ ఎఫైర్స్ అండ్ ప్రోగ్రెషన్ ప్రొఫెసర్ బి లింగా రెడ్డి మాట్లాడుతూ సిబిఐటి విద్యార్థులు సివిల్ సర్వీసెస్లో తమ కెరీర్ను కొనసాగించడానికి మరింత అంకితభావంతో మరియు చాలా ఉత్సాహంగా ఉంటారన్నారు. ఈ క్లబ్ ఫ్యాకల్టీ కన్వీనర్ డాక్టర్ జి.ఎన్.ఆర్. ప్రసాద్ "యువ ఆరవ్" లక్ష్యాలను చెప్పారు. ఉద్వేగభరితమైన సలహాదారులు మరియు ఫ్యాకల్టీ సభ్యుల నేతృత్వంలోని క్లబ్, నిపుణుల మార్గదర్శకత్వం, సమగ్ర అధ్యయన మద్దతు, సాఫ్ట్ స్కిల్స్ మరియు ఇంటర్వ్యూ శిక్షణ, కరెంట్ అఫైర్స్ మరియు విధాన చర్చలకు ప్రాప్యతను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.సివిల్ సర్వీస్ ప్రిపరేషన్లో నిబద్ధత మరియు శ్రేష్ఠత సంస్కృతిని క్లబ్ పెంపొందిస్తుందని సీనియర్ సిబ్బంది శ్రీ రాధా కృష్ణ ప్రసాద్ అన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు, సమగ్రత మరియు అంకితభావంతో సమాజానికి సేవ చేసేందుకు వారిని సిద్ధం చేసేందుకు సీబీఐటీ చేస్తున్న ప్రయత్నాలను గురించి చేశారు.ఈ క్లబ్ స్టూడెంట్ కోఆర్డినేటర్ శ్రీమతి ఎల్ వైష్ణవి మాట్లాడుతూ సిబిఐటికి చెందిన చాలా మంది విద్యార్థులు యుపిఎస్సి పరీక్ష ప్రక్రియను తెలుసుకోవడానికి చాలా ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలపై బారీ విద్యుత్ బారం మ్షెపెందుకు సిద్దమైనా రెవంత్ సర్కార్
## రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంచే ప్రతిపాదనలను ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించాలని పబ్లిక్ హియరింగ్ లో పాల్గొని ఈ ఆర్ సి ని కేటీఆర్ గారు ఒప్పించి ప్రజలపై విద్యుత్ బారం పడకుండా అపారని... ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను వినిపించిన ఇలాంటి సందర్భం చారిత్రాత్మకమని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ ఎస్ పార్టీ రామగుండం బిఆర్ఎస్ ఇంచార్జ్ కోరుకంటి చందర్ గారు అన్నారు. అధికారంలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై 18,500 కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని పెంచే ప్రయత్నాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు పబ్లిక్ హియరింగ్ లో ఒప్పించి మాఫీ చేయించిన క్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున వేడుకల చేసుకున్నారు. గోదావరిఖని పట్టణ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని టపాసులు పేల్చి ఆటపాటలతో సంబరాలు చేశారు. కేసీఆర్ గారి కేటీఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ గారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రజల పైన అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని సరైన పద్ధతిలో శాస్త్రీయంగా ఈ ఆర్ సి ముందు ఉంచడంలో విజయం సాధించారన్నారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఇదే క్రమంలో ఇటీవల విద్యుత్ చార్జీలు పెంచే ప్రయత్నంలో కేటీఆర్ ఈ.ఆర్.ఏ వద్ద ఒప్పించి మాఫీ చేయించారని అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచడం వల్ల ప్రజలతో పాటు పరిశ్రమలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతాయన్నారు.కేటీఆర్ గారు స్వయంగా సిరిసిల్లలో జరిగిన విద్యుత్ చార్జీల పెంపు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని ప్రజల వాదనను ఈఆర్సికి ఒప్పించడం జరిగిందన్నారు. ప్రజల పైన భారీ విద్యుత్ భారం మోపకుండా ప్రజల పక్షాన నిలిచిన ఈ ఆర్ సి కి ధన్యవాదాలు తెలిపే ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ సంబరాలు నిర్వహించన్నారు.ఈ కార్యక్రమం లో రామగుండం డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పోరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణీ బాదె అంజలి దేవి గాధం విజయ పెంట రాజేష్ నాయకులు గోపు అయులయ్య యాదవ్ అచ్చే వేణు బొడ్డుపల్లి శ్రీనివాస్ మెతుకు దేవరాజ్ చల్లా రవీందర్ రెడ్డి జహిద్ పాషా పిల్లి రమేష్ సట్టు శ్రీనివాస్ నూతి తిరుపతి తోకల రమేష్ సింహచలం రత్నకర్ చల్లగురుగుల మొగిళి ఆర్శనపల్లి శ్రీనివాస్ రామరాజు ఇరుగురాళ్ల శ్రావన్ దాసరి అనంద్ ముద్దసాని సంధ్యా రెడ్డి వీరాలాల్ అల్లం అయులయ్య స్వప్న గఫార్ చింటూ ఓదేలు వెంకన్న వెంకటేష్ లక్ష్మి మునివర్ బచ్చాల మొగిలి తదితరులు పాల్గొన్నారు.



## ఉదారత చాటుకున్న రేగొండ ఎస్ఐ సందీప్ కుమార్



రేగొండ, మండలం రిపోర్టర్ - మంతెన సురేష్ (శుభోదయం న్యూస్ ): రేగొండ మండలం, నిరుపేద కుటుంభాలకు ఉదారతను చాటుకొని రేగొండ ఎస్సై సందీప్ కుమార్ బియ్యం పంపిణీ చేశారు. ఉమ్మడి రేగొండ మండలం, పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా చెంచుపల్లె గ్రామంలో కటిక నిరుపేదల కు ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం పలువురికి, అందించారు.ఈ సందర్భంగా ఎస్ఐ సందీప్ కుమార్ మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకోవడం మానవ ధర్మం అని యువత కూడా వృధా ఖర్చులు పక్కన బెట్టి ఇలాంటి సేవ కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని పిలుపు ఇచ్చారు.చెంచు ప్రజలు మాట్లాడుతూఎస్ఐ కుటుంబం ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో చల్లగా ఉండాలని మాలాంటి నిరుపేదలకు ఆర్థిక సాయం అందించిన వారి కుటుంబం అన్నివేళలా ఆనందంగా ఉండాలని ఆ దేవుని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సురేందర్





కామారెడ్డి జిల్లా ప్రతినిది పోచయ్య, (శుభోదయం న్యూస్ ): ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో మరణించిన కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే సురేందర్ పరామర్శించారు.మండలంలోని శివనగర్ గ్రామానికి చెందిన మోహన్ గౌడ్ మృతి చెందిన విషయం తెలియడంతో ఆయన పార్థివదేహాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని ప్రముఖ న్యాయవాది ఇమ్యానుల్ మృతిచెందడంతో ఆయన ఇంటివద్దకు వెళ్లి మృతుడికి నివాళ్ళు అర్పించారు. అనంతరం పార్టీవదేహం వద్ద సాంప్రదాయ పద్ధతిలో ప్రార్థన చేసి కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు. అలాగే మండలంలోని అడ్వి లింగాల గ్రామానికి చెందిన పోలీస్ శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకొని మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని తెలిపారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ యెల్లారెడ్డి సొసైటీ అధ్యక్షులు ఎగుల నర్సింలు మునిసిపల్ సభ్యులు ఎరుకల సాయిలు నాయకులు శ్రవణ్ నాగం సురేందర్ నెల్లి గోపాల్ బబ్లూ నాగం పరందాములు శివనంది దయాకర్ వంజరి రవి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఐకేపీ ఏపీఎం నరేందర్




జిన్నారం(శుభోదయం న్యూస్ ):మండల కేంద్రం జిన్నారం మరియు ఊట్ల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిన్నారం మండల ఐకేపీ ఏపీఎం నరేందర్ బుధవారం ప్రారంభించారు. రైతుల నుండి నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కేంద్రాలను ప్రారంభించిందని అన్నారు. దళారుల చేతిలో మోసపోకుండా రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ



రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వద్దే కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్, రాజు గౌడ్, కోరబోయిన నరేష్, మాజీ సర్పంచ్ శివరాజ్, మాజీ ఉపసర్పంచ్ రవీందర్, ఎనగండ్ల నరేందర్ గౌడ్, జనార్దన్ గౌడ్, సుధాకర్, శంకరయ్య, పల్నాటి భాస్కర్, ఎర్రవల్లి ప్రవీణ్, సంజీవ, రైతులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్చెరు మాజీ జడ్పీటీసీ
## మాదిరి జైపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చీరలను పంపిణీ



పటాన్చెరు(శుభోదయం న్యూస్ ):దీపావళి పండుగను పురస్కరించుకొని, పటాన్చెరు యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ తన తాతయ్యతో కలిసి స్థానిక మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ, ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. పటాన్చెరులోని మాదిరి జైపాల్ రాజు స్వగృహానికి పెద్ద ఎత్తున మహిళలు హాజరై, దీపావళి కానుకగా ఇచ్చిన చీరలను సంతోషంగా తీసుకున్నారు.

## గండిపేట మండలంలో తన నూతన శాఖను ప్రారంభించిన యాక్సిస్ బ్యాంక్



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): యాక్సిస్ బ్యాంక్ గండిపేట్ మండలంలో కొత్త బ్రాంచ్ను ప్రారంభించిది. ఈ బ్రాంచ్ను యాక్సిస్ బ్యాంక్ సీనియర్ అధికారులతో కలిసి సీబీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సీవీ నరసింహులు ప్రారంభించారు.కొత్త బ్రాంచ్ గండిపేట మరియు పరిసర ప్రాంతాలలోని నివాసితులు, చిన్న వ్యాపార యజమానులు మరియు వ్యవసాయ కమ్యూనిటీకి సేవింగ్స్ మరియు కరెంట్ ఖాతాలు, రుణాలు మరియు డిజిటల్ బ్యాంకింగ్ మద్దతుతో సహా అవసరమైన బ్యాంకింగ్ సేవలకు అనుకూలమైన యాక్సెస్ను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వ్యూహాత్మక స్థానం పట్టణ మరియు గ్రామీణ కస్టమర్లు ఇద్దరూ తమ ఇళ్లకు దగ్గరగా ఆర్థిక సేవలను పొందగలరని నిర్ధారిస్తుంది, దూర ప్రయాణ అవసరాన్ని తగ్గిస్తుంది మరియు ఆర్థిక లావాదేవీలను మరింత సమర్థవంతంగా చేస్తుంది.ఈ సందర్భంగా బ్యాంక్ అధికారి మాట్లాడుతూ గండిపేట వాసులకు సురక్షితమైన మరియు సమర్థవంతమైన బ్యాంకింగ్ అనుభవాన్ని అందించడానికి, ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి తోడ్పడేందుకు ఈ కొత్త బ్రాంచ్ కట్టుబడి ఉందన్నారు.గండిపేట్ బ్రాంచ్ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం, ఆర్థిక నిర్వహణ, చిన్న వ్యాపారాలను పెంచుకోవడం మరియు భవిష్యత్తు కోసం ప్రణాళిక చేయడంలో సహాయపడే వివిధ ఆర్థిక ఉత్పత్తులను అర్థం చేసుకోవడానికి మరియు యాక్సెస్ చేయడానికి నివాసితులకు సహాయం చేస్తుంది. పట్టణ మరియు గ్రామీణ ఆర్థిక అవసరాల మధ్య అంతరాన్ని తగ్గించడం ద్వారా, యాక్సిస్ బ్యాంక్ గండిపేట వృద్ధి కథలో భాగమైనందుకు గర్విస్తోంది.ప్రొఫెసర్ సీవీ నరసింహులు మాట్లాడుతూ యాక్సిస్ బ్యాంక్ మన దేశంలోనే అత్యుత్తమ బ్యాంక్ అని అన్నారు. వారి సేవలు అపారమైనవి. గండిపేట మండల ప్రజలు ఇప్పుడు యాక్సిస్ బ్యాంక్ నుండి ఉత్తమ బ్యాంకింగ్ సేవలను పొందవచ్చు. ఆహ్వానించినందుకు బ్యాంకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## చిత్రంతో దీపావళి శుభాకాంక్షలు తెలిపిన రామకోటి రామరాజు దంపతులు




సిద్దిపేట జిల్లా, (శుభోదయం న్యూస్): దీపావళికి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని అవాలతో లక్ష్మీ అమ్మవారి అద్భుత చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ప్రపంచం వ్యాప్తంగా ఉన్న రామకోటి భక్తులందరికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు దంపతులు..ఈ సందర్భంగా మాట్లాడుతూ రామకోటి సంస్థ ద్వారా ప్రతి రోజు లక్షల మంది రామనామాన్ని లిఖిస్తున్నారన్నారు. వారందరికీ లక్ష్మీ దేవి ఆశీస్సులు కలగాలని లక్ష్మీదేవికి ప్రత్యేకంగా పూజించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు రామకోటి రామరాజు దంపతులు.

## పామూరు పట్టణ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మెంటా నరసింహారావు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): పామూరు ప్రజలకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఆర్యవైశ్యులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య ప్రముఖులు టిడిపి యువ నాయకులు మెంట నరసింహారావు, మొగుళ్ళురు మధు. చీకటిని చీల్చడం, వెలుగులు నింపడం దీపావళి సారాంశమని, రాక్షసుడైన నరకాసురుని వధించి, వెలుగు రేఖలతో అంబరాన్ని తాకేలా ప్రజలు సంబరాలు జరుపుకుంటారని పేర్కొన్నారు. ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని, ప్రమిదలతో పెట్టే దీపాల వెలుగులో ఇంటిల్లపాది సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రతి ఇంట లక్ష్మీదేవి పూజతో లక్ష్మీదేవి కరుణ కటాక్షములు సిద్ధిస్తాయన వారు ఆకాంక్షించారు.

## సింగరాయకొండ విద్యార్థినికి ఆర్థిక సహాయం చేసిన జిల్లా ఎస్పీ దామోదర్!



సింగరాయకొండ మండల రిపోర్టం(శుభోదయం న్యూస్ ): పసుమర్తి జాలయ్య సింగరాయకొండ పి ఎన్ సి.ఏ డిగ్రీ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతూ ఫీజు చెల్లించే స్తోమత లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థినికి తనకు అందిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ దామోదర్ స్పందించారు. తన సొంత నిధుల నుండి 6 వేల రూపాయలు సింగరాయకొండ ఎస్సై మహేంద్ర ద్వారా కాలేజ్ యాజమాన్యానికి అందజేశారు.

## పామూరు మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి ఎంసీ చైర్మన్ యారవ



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్ ):కనిగిరి ప్రజలకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు, దీపావళి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి యువ నాయకులు, కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు.చీకటిని చీల్చడం, వెలుగులు నింపడం దీపావళి సారాంశమని, రాక్షసుడైన నరకాసురుని వధించి, వెలుగు రేఖలతో అంబరాన్ని తాకేలా ప్రజలు సంబరాలు జరుపుకుంటారని పేర్కొన్నారు. ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని, ప్రమిదలతో పెట్టే దీపాల వెలుగులో ఇంటిల్లపాది సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రతి ఇంట లక్ష్మీదేవి పూజతో లక్ష్మీదేవి కరుణ కటాక్షములు సిద్ధిస్తాయన ఆయన ఆకాంక్షించారు.

## మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జి.బి. అర్.



పుల్లలచెరువు మండలరిపోర్టర్.(శుభోదయం న్యూస్ ):పుల్లలచెరువు మండలం ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు, గజ్వల్లి భాస్కరరావు చీకటిని చీల్చడం, వెలుగులు నింపడం దీపావళి సారాంశమని, రాక్షసుడైన నరకాసురుని వధించి, వెలుగు రేఖలతో అంబరాన్ని తాకేలా ప్రజలు సంబరాలు జరుపుకుంటారని పేర్కొన్నారు. ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని, ప్రమిదలతో పెట్టే దీపాల వెలుగులో ఇంటిల్లపాది సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రతి ఇంట లక్ష్మీదేవి పూజతో లక్ష్మీదేవి కరుణ కటాక్షములు సిద్ధిస్తాయన ఆయన ఆకాంక్షించారు.

## పామూరు మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బొల్లా నరసింహారావు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్ ):పామూరు ప్రజలకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఆర్యవైశ్యులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి యువ నాయకులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు.చీకటిని చీల్చడం, వెలుగులు నింపడం దీపావళి సారాంశమని, రాక్షసుడైన నరకాసురుని వధించి, వెలుగు రేఖలతో అంబరాన్ని తాకేలా ప్రజలు సంబరాలు జరుపుకుంటారని పేర్కొన్నారు. ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని, ప్రమిదలతో పెట్టే దీపాల వెలుగులో ఇంటిల్లపాది సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రతి ఇంట లక్ష్మీదేవి పూజతో లక్ష్మీదేవి కరుణ కటాక్షములు సిద్ధిస్తాయన ఆయన ఆకాంక్షించారు.

## పరిగి నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన - మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి....



దోమ, (శుభోదయం న్యూస్ ): వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ ప్రజలకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ దీపావళి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దీపావళి పండుగను పేద, ధనిక, పేద, వయస్సు తారతమ్యం లేకుండా జరుపుకునే విజయోత్సవ పండుగ దీపావళి అని, ప్రతి కుటుంబంలో నూతన వెలుగులు నిండాలని, ప్రతి ఒక్కరు ఆయురారోగ్యంతో జీవితం గడపాలని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆకాంక్షించారు..

## పౌరహక్కుల అవగాహన కార్యక్రమానికి విచ్చేసిన ఎస్సై, తహసిల్దార్



తనకల్లు మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోని మండ్లి పల్లి గ్రామ ఎస్సి కాలనిలో పౌర హక్కుల దినోత్సవాణ్ని బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ శోభ సువర్ణమ్మ, మరియు స్థానిక ఎస్ ఐ గోపి హాజరయ్యారు. తహసీల్దార్ మాట్లాడుతూ::- ప్రతి పౌరుడికి హక్కులు అనేటివి ఉంటాయని, దానిని ప్రజలు సక్రమంగా వినియోగించుకోవాలని, అక్కడ ఆవేశానికి విచ్చేసిన మహిళలకు, రైతులకు పౌర హక్కుల సేవలు గురించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎస్సై మాట్లాడుతూ::- ప్రజలకు ఉన్నటువంటి పౌర హక్కులు సేవలు గుర్తించి, సకాలంలో వాటిని వినియోగించుకోవాలని, అదేవిధంగా గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పటికీ దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయవచ్చుని, ప్రజలందరూ ఐక్యమత్యంతో కలిసి ఉండాలని, ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రకాశం నెల్లూరు చిత్తూరు జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీకాంత్



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):కందుకూరు, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, కుప్పం నియోజకవర్గ సమన్వయకర్తల చైర్మన్ ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ లక్ష్మీ దేవి అనుగ్రహంతో ఆయురారోగ్యాలతో, సుఖసంపదలతో ఉండాలని ఆయన అన్నారు. భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరూ దీపావళి పండుగ చేసుకోవాలని, బాణసంచా కాల్చేటప్పుడు ప్రతి ఒక్కళ్ళు జాగ్రత్తలు పాటిస్తూ దీపాల పండుగను ఆనందాల మధ్య కుటుంబ సభ్యులకు జరుపుకోవాలని ఎమ్మెల్సీ శ్రీకాంత్ సూచించారు. దీపావళి పర్వదిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ లను అందజేయడం మహిళల జీవితాల్లో ఈ దీపావళి పండుగ కొత్త కాంతులను నింపుతుంది అని అన్నారు.

## క్యాన్సర్ పేషెంట్ అనిజ కి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం

### తారక్ చేయూత ట్రస్ట్ ప్రెసిడెంట్ అంకె రామాంజి



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్ ):అనంతపురం జిల్లా కళ్యాణ్ దుర్గం నియోజకవర్గానికి సంబంధించిన అనిజ బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ హైదరాబాదులో గల బసవతారకం హాస్పిటల్ కి ట్రీట్మెంట్ కోసం వెళ్లడానికి డబ్బులు లేక తారక్ చేయూత ట్రస్ట్ ప్రెసిడెంట్ అంకె రామాంజి నీ సంప్రదించగా వెంటనే స్పందించిన తారక్ చేయూత ట్రస్ట్ సభ్యులు దాతల సహకారంతో హైదరాబాద్ వెళ్లడానికి క్యాన్సర్ పేషెంట్ అనిజ కూతురికి పదివేల రూపాయలు ఖర్చులకు అందించడం జరిగింది అని తారక్ చేయూత అధ్యక్షులు అంకె రామాంజి తదుపరి వారు మాట్లాడుతూ అంతే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎంతో మంది నిరుపేదలకు వృద్ధులకు, వికలాంగులకు, చిన్నారులకు, సహాయం చేయడంలో తారక్ చేయూత ట్రస్ట్ సభ్యులు అందరూ కలిసి చాలామందికి సహాయం అందించడం జరిగిందన్నారు. ఈనెల 29వ తేదీన శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని రామ్ నగర్ కు చెందిన మధుప్రియ అనే ఒక చిన్న పాపకు చాలా సీరియస్ గా ఉండి అనంతపురం హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న విషయం తెలుసుకొని వెంటనే వారికి పదివేల రూపాయలు సహాయం అందించడం జరిగిందన్నారు. ఇలా ఎంతో మందికి సహాయం అందిస్తున్న తారక్ చేయూత ట్రస్ట్ ప్రెసిడెంట్ అంకె రామాంజికి,ట్రస్ట్ సభ్యులకు బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అనారోగ్యంతో వివాహిత ఆత్మహత్య



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి(శుభోదయం న్యూస్ ):పట్టణంలోని కేతిరెడ్డి కాలనీలో ఖాదర్ బాషా భార్య షేక్ నూర్జహాన్ (38) అనారోగ్యంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకుని మృతి చెందడం జరిగింది ఈ సందర్భంగా టూటౌన్ సీఐ రెడ్డప్ప మాట్లాడుతూ స్థానికులు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్యకు గల కారణాల పై విచారణ చేయడం జరిగిందన్నారు. భర్త ఖాదర్ బాషా మూడు సంవత్సరాల కిందట మృతి చెందాడని తెలిపారు. మృతురాలు షేక్ నూర్జహాన్ రేషన్ పని కూలి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారని తెలిపారు. గత కొన్ని నెలలుగా మృతురాలు నూర్జహాన్ కు అనారోగ్యం రావడంతో, ఇంట్లోని ఓ గదిలో ఉరివేసుకొని మృతి చెందిందని తెలిపారు. మృతురాలకు 18 సంవత్సరాల షేక్షావలి, 9 సంవత్సరాల షాషవళి కలరని తెలిపారు. వీరు కూడా ఇంట్లో లేని సమయంలో ఈ సంఘటన జరిగిందని వారు తెలిపారు. తదుపరి మృతురాలు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, శవ పరిక్ష అనంతరం కుటుంబ సభ్యులకు అందజేశారు.టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## దాతల సహాయం కోసం ఎదురుచూపు

### పాప ఆరోగ్యానికి సహాయం చేయాలని కోరుచున్నా తల్లిదండ్రులు



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్ ):శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని రాంనగర్ కు చెందిన రెడ్డమ్మ బేల్దారి వెంకటేష్ దంపతుల కూతురు మధుప్రియ ఒకటవ తరగతి చదువుతుంది ఐతే 6 సంవత్సరాల ఈ పాపకి డెంగ్యూ జ్వరం వచ్చి తలలో నీరు దిగిందని డాక్టర్లు తెలియజేశారుఐతే ఇప్పుడు అనంతపురం స్టార్ కిడ్స్ చిల్డ్రన్స్ హాస్పిటల్ లో ఆదివారం నుంచి చికిత్స పొందుతున్నది. దాదాపు ఇప్పటికే 90 వేల దాకా ఖర్చయింది అని,ఇంకా రెండు లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు అని తల్లిదండ్రులు తెలిపారు.బేల్దారి కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్న వెంకటేష్ కుటుంబం ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు దయచేసి దాతలు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని పాప ఆరోగ్యానికి సహాయం చేయాలని కోరుచున్నారు.సెల్:9346783706 , పాపమేన మామ ఫోన్ పే :9949677023 అందరూ స్పందించి సహాయం చేస్తారని ఆశిస్తున్నారు.

## పట్టణ ప్రజలందరూ దీపావళి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

### వన్ టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్ ):శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం వన్ టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్ పోలీస్ స్టేషన్ నందు మీడియాతో మాట్లాడుతూ ధర్మవరం పట్టణ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు వన్ టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు అదేవిధంగా పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్లో టపాకులు షాపులు ఏర్పాటు చేశారని కావున పట్టణ ప్రజలు టపాకులు షాపుల వద్ద అగ్గిపెట్టి సీజర్ లైట్ లాంటి వస్తువులు తీసుకురాకూడదని టపాకులు కొనే వ్యక్తులు ద్విచక్ర వాహనాల్ని గ్రౌండ్ లోకి అనుమతించబడవని అలాగే ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఓకే చోట పార్క్ చేయాలన్నారు కాటన్ వస్త్రాలు ధరించి టపాకులు కాల్చాలన్నారు చిన్నపిల్లలతో పటాకులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు జాగ్రత్త పాటించాలన్నారు. అందరూ సంతోషంగా దీపావళి పండగ జరుపుకోవాలన్నారు.

## పోలీస్ అమరవీరులకు ఎస్పీ రత్నా ఆధ్వర్యంలో ఘన నివాళి ఃఖ-అమరవీరులను స్మరిస్తూ




పుట్టపర్తిలో కొవ్వొత్తుల ర్యాలీ ఃఖ- సత్య సాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్ ): శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో ఎస్పి రత్న ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరులను స్మరిస్తూ క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. పుట్టపర్తి లోని సత్యమ్మ దేవాలయం వద్ద నుండి ఆర్చి వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రత్న, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఏఎస్పి శ్రీనివాసులు,ఆర్డీవో సువర్ణ, ఏ ఆర్ డి ఎస్ పి విజయ్ కుమార్, సీఐ లు సునీత, ఇందిరా, ఎస్సై లింగన్న,ఇతర ఎస్ ఐ లు శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ, ఏపీఎంఐపి పిడి సుదర్శన్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ రత్న ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు మాట్లాడుతూ దేశ రక్షణలోనూ ప్రజల రక్షణలో పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని వారు తెలిపారు.

## ఏపీ సీఎంతో నీతి ఆయోగ్ సీఈఓ భేటీ..
## స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్?పై కీలక చర్చ



**అమరావతి,:** స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ - 2047కు సంబంధించిన అంశాలపై ఏపీ సీఎం చంద్రబాబుతో నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రమణ్యం భేటీ అయ్యారు. అమరావతిలోని సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో నీతి ఆయోగ్ ?కు సంబంధించిన సలహాదారు, డైరెక్టర్లతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ తో పాటు వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇక, కేంద్ర సర్కార్ పథకాల అమలు తీరుపై ఈ భేటీలో ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తుంది. ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047 ప్రణాళిక రూపొందించినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యంగా విజన్ డాక్యుమెంట్?ను రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాల స్థాయిలో రూపొందించినట్టు సీఎం తెలిపారు. కాగా, వ్యవసాయం, ఆక్వా తదితర రంగాల్లో అభివృద్ధి సాధించేలా ఇప్పటికే కార్యాచరణ ప్రణాళిక రెడీ చేసినట్టు నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రమణ్యంకి ఏపీ సీఎం చంద్రబాబు వివరించారు. ప్రభుత్వ ప్రాధాన్యాలైన పేదరిక నిర్మూలన, ఈజ్ ఆఫ్ లివింగ్, సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి, డెమోగ్రాఫిక్ మేనేజిమెంట్, డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ లాంటి గ్రోత్ ఇంజన్లతో వృద్ధి రేటు సాధించేలా ఈ ప్రణాళికలు రూపొందాయని వీటిని సమర్ధంగా అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేసినట్టు ఈ సమావేశంలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## మురుగు నీటిని గోదావరికి వదిలివేయడంతో దుర్వాసన వస్తుంది..




**అమరావతి,:** రాజమండ్రిలో గోదావరి స్నాన ఘట్టాలు అస్థవ్యస్తంగా తయారయ్యాయి.. మురికి నీటిని గోదావరిలోకి వదిలివేయడంతో దుర్వాసన వస్తుంది అని వైసీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆరోపించారు. నవంబర్ రెండో తేదీ నుంచి కార్తీక మాసం మొదలవుతుంది.. ఈ సందర్భంలో స్నాన ఘట్టాలు బురదమయంగా మారిపోయి.. మురికి నీటితో కంపు కొడుతుందన్నారు. కార్తీక మాసం సందర్భంగా రాజమండ్రి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రతి రోజు వేల సంఖ్యలో భక్తులు విచ్చేసి గోదావరి నదిలో పుణ్య స్థానాలు ఆచరిస్తారు అని చెప్పుకొచ్చారు. అలాగే, రాజమండ్రిలోని పవిత్రమైన పుష్కర ఘాటు కోటిలింగాలు, మార్కండేయ ఘాటులతో పాటు గౌతమి ఘాట్ లోనూ ఇదే దుస్థితి నెలకొంది అన్నారు. ఇది రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని మాజీ ఎంపీ భరత్ పేర్కొన్నారు. అలాగే, మార్కండేయ ఘాట్ లో నరక చతుర్దశి సందర్భంగా గోదావరి నదిలో కలశ పూజ నిర్వహించడానికి వచ్చిన మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘాట్లు ఇలా ఉంటే కార్తీక మాసంలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించడం ఎలా అంటూ ప్రశ్నించారు. వెంటనే ఘాట్లు మరమ్మతులు చేపట్టాలని.. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. కార్తీకమాసంలోనే భక్తులకు సౌకర్యాలు కల్పించలేకపోయినా అధికార యంత్రాంగం, ఎన్డీయే కూటమి పార్టీలు నిద్రపోతున్నాయా అంటూ వైసీపీ నేత మార్గాని భరత్ విమర్శించారు.

## మిళనాడులో ఎవరూ చేయలేని పని "విజయ్" చేశాడు..


**న్యూఢిల్లీ,:** తమిళనాట యాక్టర్ విజయ్ పార్టీ "తమిళగ వెట్రి కజగం(టీవీకే)" సంచలనంగా మారింది. ఆదివారం విల్లుపురం వేదికగా జరిగిన తొలి సభకే దాదాపుగా 8 లక్షల మంది హాజరు కావడం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా విజయ్ పావులు కదుపుతున్నాడు. ఈ సభలో అధికార డీఎంకే పార్టీని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఒకే కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటోందని చెప్పారు. ఇదే విధంగా మతతత్వ రాజకీయాలు చేసే పార్టీలకు తాము వ్యతిరేకమని పరోక్షంగా బీజేపీ పేరు తీసుకువచ్చారు. ఇదిలా ఉంటే, తమిళనాడులో రాజకీయాలు ముఖ్యంగా ద్రవిడవాదం, పెరియార్ సిద్ధాంతాల ఆధారంగా నడుస్తాయి. అయితే, విజయ్ మాత్రం పెరియార్ సిద్ధాంతాల గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. ద్రావిడ ఐకాన్‌గా భావించే పెరియార్ "దేవుళ్లను తిరస్కరించే సిద్ధాంతం"ని తాము తీసుకోవడం లేదని, కానీ ఆయన చెప్పిన సామాజిక న్యాయం, మహిళా సాధికారత అనే పెరియార్ చెప్పిన అంశాలను మాత్రం తీసుకుంటామని చెప్పారు. డీఎంకే వ్యవస్థాపకులు అన్నాదురై





చెప్పినట్లు "అందరూ ఒక్కరే, ఒక్కడే దేవుడు" అనేదే తమ భావజాలమని ప్రకటించాడు. ఇలా పెరియార్ వైఖరి నుంచి విజయ్ తప్పుకోవడం సంచలనంగా మారింది. సాధారణంగా తమిళనాడు రాజకీయాలు అన్ని పెరియార్ చుట్టూ తిరుగుతుంటాయి. అలాంటిది ఆయన సిద్ధాంతాలకు విజయ్ దూరంగా ఉండటం ప్రధాన చర్చగా మారింది. పెరియార్ అతడి రాజకీయాలే తమిళనాడులో డీఎంకే, ఏఐడీఎంకేలకు పునాది. జస్టిస్ పార్టీ అధినేత పెరియార్ 1944లో దాని పేరును ద్రవిడర్ కజగంగా మార్చారు. 1949లో అన్నాదురై పార్టీని విభజించి డీఎంకేను స్థాపించారు. ఆ తర్వాత 1972లో ఎంజీ రామచంద్రన్ డీఎంకేను చీల్చి ఏఐఏడీఎంకేను స్థాపించారు. ప్రముఖ దేశాలయాలు ఉన్న తమిళనాడు రాష్ట్రంలో మతపరమైన భావాలు పుంజుకుంటున్న తరుణంలో విజయ్ రాజకీయ అరంగ్రేటం జరిగింది. తమిళనాడులో మాజీ ఐఏఎస్ అన్నామలై ఆధ్వర్యంలో బీజేపీ అక్కడ జాతీయవాదాన్ని, హిందుత్వాన్ని తట్టిలేపుతోంది. 2024 ఎన్నికల్లో బీజేపీ సీట్లు గెలవకున్నా, ఓట్ల శాతాన్ని భారీగా పెంచుకోగలిగింది. నిజానికి జోసెఫ్ విజయ్ క్రిష్టియన్, కానీ ఆ మతాన్ని పెద్దగా ఆచరించడం లేదు. ఆయన తల్లి, భార్య హిందూ ముదలియర్‌లు. ఈ సమీకరణం విజయ్‌కి కలిసి వస్తుందని అనుకుంటున్నారు. దీనికి తోడు ఆయనకు ఉన్న ఫ్యాన్ బేస్ కూడా ఇందుకు ఓ కారణం. డిప్యూటీసీఎం ఉదయనిధి స్టాలిన్ సనాతనాన్ని తుడిచిపెట్టాలి అని చేసిన వ్యాక్యలు దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై అక్కడి హిందువుల్లో కూడా కాస్త వ్యతిరేఖత ఉంది. ఈ నేపథ్యంలో విజయ్ మతాల విషయంలో న్యూట్రల్‌గా ఉంటడం కలిసి రావచ్చు. గతంలో ఉన్నంత బలంగా ఏఐడీఎంకే లేదు. బీజేపీ అన్నామలై నేతృత్వంలో ఎదిగేందుకు ప్రయత్నిస్తోంది. ఈ రాజకీయ శూన్యత అనేది విజయ్‌కి కలిసి రావచ్చు.

## దీపావళి కానుక.. రూ.2,684 కోట్లు మంజూరు..



**అమరావతి,:** దీపావళి కానుకగా సూపర్ సిక్స్ లో భాగంగా ఉచిత సిలిండర్ల పథకం అమల్లోకి తీసుకురాబోతోంది ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం.. ఇప్పటికే దీనికి సంబంధించిన గ్యాస్ బుకింగ్స్ ప్రారంభమైన విషయం విదితమే.. అయితే, ఈ పథకం లబ్ధిదారులకు గుడ్‌న్యూస్ చెబుతూ.. దీపం-2 పథకానికి రూ.2,684 కోట్లు మంజూరు చేసింది రాష్ట్ర ప్రభుత్వం.. మొదటి విడతకు అయ్యే ఖర్చు 894 కోట్ల రూపాయల మొత్తాన్ని పెట్రోలియం సంస్థలకు ఈ రోజు అందజేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. నిన్నటి నుంచి అమల్లోకి వచ్చేసింది దీపం -2 పథకం.. ఇక, 1వ తేదీన శ్రీకాకుళం జిల్లాలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు.. సచివాలయంలో.. హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ప్రతినిధులకు ఈ సబ్సిడీ మొత్తాన్ని ఈ రోజు అందించారు సీఎం చంద్రబాబు.. ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే.. ఇక, పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు తెనాలి నుంచి వచ్చిన దీపం పథకం లబ్ధిదారు బాలమ్మ, ఏలూరు నుంచి వచ్చిన లబ్ధిదారు భవానీ, విజయవాడ నుంచి వచ్చిన లబ్ధిదారు మంగతాయారు, సివిల్ సప్లై శాఖ అధికారులు, పెట్రోలియం సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# బీజేపీ సౌత్ మార్క్ ప్లాన్...



దేశంలో నార్త్ సౌత్ డివైడ్ ఉందని ఇటీవల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయమై చాలాకాలంగా విమర్శలు సైతం ఉన్నాయి. అయితే, గతంతో పోల్చితే దక్షిణాదిన కమలనాధుల బలం క్రమంగా పెరుగుతూ వస్తోంది. సౌత్ ఇండియాకు గేటు వేగా భావించే తెలంగాణలో 8 అసెంబ్లీ ఎనిమిది పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకున్న కమలం పార్టీ తన పట్టు నిలుపుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే ఉత్తరాదిన బలహీన పడిన లోటును దక్షిణాదిన భర్తీ చేయాలని ఆలోచనలో ఉన్నట్లు వినికిడి. మోడీ, అమిత్ షా ద్వయం కేంద్ర రాజకీయాల్లోకి అడుగుపెట్టిన కాలం నుంచి బీజేపీలో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. రాజకీయంగా పదునైన వ్యూహాలను రచించడంలో వీరు దిట్ట అని రాజకీయ వర్గాల వాదన. ఇందుకు ఎన్నికల్లో కమలం పార్టీ విజయ పరంపర కొనసాగించడమే నిదర్శనమని పేర్కొంటారు. ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో రాజకీయ పరిస్థితులను సునిశితంగా పరిశీలించి వ్యూహాలను మారుస్తుంటారని టాక్.

ఉత్తరాదిన బలహీనపడటంతో..

గతంతో పోల్చితే దక్షిణాదిన కమలనాధుల బలం క్రమంగా పెరుగుతూ వస్తోంది. సౌత్ ఇండియాకు గేటు వేగా భావించే తెలంగాణలో 8 అసెంబ్లీ ఎనిమిది పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకున్న కమలం పార్టీ తన పట్టు నిలుపుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే ఉత్తరాదిన బలహీన పడిన లోటును దక్షిణాదిన భర్తీ చేయాలని ఆలోచనలో ఉన్నట్టు వినికిడి. ఈ క్రమంలోనే దక్షిణ భారతదేశానికి చెందిన వ్యక్తికి జాతీయ అధ్యక్ష పదవిని కట్టబెట్టబోతున్నారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందుకు బీజేపీ జాతీయ అధ్యక్ష పదవికి కేంద్ర మంత్రి ప్రస్తుత తెలంగాణ కమలం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డిని నియ మించే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.

తెలుగు వారికి అవకాశం?

ఈ పదవికి తొలుత మధ్యప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి, ప్రస్తుత కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేరును జాతీయ అధ్యక్ష పదవికి పరిగణనలోకి తీసుకున్నట్లు ప్రచారం జరిగింది. కాగా మోడీ కేబినెట్‌లోకి ఆయన వెళ్లడం తో ఆ ప్రచారానికి ఫుల్ స్టాప్ పడింది. ఇక ఆ తర్వాత నితిన్ గడ్కరీ పేరు కూడా వినబడినప్పటికీ ఆయన ఆసక్తి చూపలేదని తెలుస్తోంది. దీంతో కేంద్ర అధినాయకత్వం సైతం తమకు అనువుగా ఉండే నాయకుడికే పార్టీ జాతీయ అధ్యక్ష పదవి కట్టబెట్టాలని ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది.

సౌమ్యుడికి అత్యున్నత పదవి దక్కితే..

ప్రస్తుత బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మాదిరిగానే సౌమ్యుడిగా, వివాదరహితుడిగా పేరు న్న కిషన్ రెడ్డి జాతీయ అధ్యక్ష పదవికి అర్హుడనే వాద న సైతం ఉంది. ఆయనకు పదవి లభించినట్లయితే తెలుగువాడికి.. వెంకయ్యనాయుడు, బంగారు లక్ష్మణ్ తర్వాత మరోసారి అవకాశం దక్కినట్లేనని పలువురు అభిప్రాయపడుతున్నారు. బీజేవైఎం నేతగా కిషన్‌రెడ్డికి ప్రధాని నరేంద్ర మోడీతో ఉన్న ప్రత్యేక అనుబంధం, రాజకీయాల్లో హుందాతనంగా ఉండటం, అన్ని వర్గాలతో సత్సంబంధాలు కలిగి ఉండటం, పార్టీని నమ్ముకున్న కార్యకర్తగా ముం దుకు సాగడం వంటి లక్షణాలు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి కలిసి వచ్చే అంశాలుగా ఉన్నాయి. దీనికి తోడు కిషన్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి గాని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాకు గాని ఏ విధంగానూ పోటీదారు పార్టీలో కారనే అంచనాతో కిషన్ రెడ్డి ని జాతీయ అధ్యక్ష పదవికి అభ్యర్థిగా పరిశీలిస్తున్నట్టుగా సమాచారం.

ఢిల్లీలో తెలుగు ప్రాభవం!

కిషన్ రెడ్డికి జాతీయ అధ్యక్ష పదవి కట్టబెట్టడం ద్వారా బీజేపీని దక్షిణ భారతదేశంలో మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీలో ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే డివిజన్ లేదని గట్టిగా చెప్పాలని కాషాయ దళం భావిస్తున్నట్టుగా తెలు స్తోంది. ఏది ఏమైనప్పటికీ కిషన్ రెడ్డికి బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి లభించినట్లయితే కేంద్రంలో తెలుగువారి ప్రభావం, ప్రాభవం పూర్వ స్థితికి చేరుకునే అవకాశాలు కనబడుతున్నాయని రాజకీ య పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఒకప్పుడు కేం ద్రంలో వెంకయ్యనాయుడు, జైపాల్ రెడ్డి వంటి వారు ఉండి తెలుగు రాష్ట్రాలకు కావలసిన అంశా లపై గట్టిగా కొట్లాడే వారు, రాను రాను కేంద్రంలో తెలుగు నాయకుల ప్రభావం తగ్గిపోతున్న క్రమంలో బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి నియామకం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# న్యాయమూర్తుల తీర్పుల్లో అభ్యంతరాలు..



ఈ మధ్య కాలంలో న్యాయవ్యవస్థ విపరీతమైన విమర్శకు గురవుతున్నదనేది వాస్తవం. ఇందుకు కారణం తీర్పులు వెలువరించటంలో జరిగే అసాధారణ జాప్యం. కోర్టు ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత కేసు తీర్పును రిజర్వు చేసి, నెలల తరబడి తీర్పు వెలువరించక పోవడంతో సంబంధిత కక్షిదారులకి ఎవరికీ చెప్పుకోలేని దుస్థితి ఏర్పడుతుంది. సంబంధిత పిటిషన్‌లో వాదనలు ముగిసిన పిదప ఎంత కాలంలోగా హైకోర్టులు తీర్పులు వెలువరించవలసి ఉంటుందనే దానిపై చట్టాలచే నిర్దేశించబడిన నిబంధనలు ఏవీ లేవు. కానీ, ఈ విషయంలో సుప్రీంకోర్టు తన తీర్పుల ద్వారా హైకోర్టులకు స్పష్టంగా ఎన్నోసార్లు మార్గదర్శకాలు సూచించింది. ఒక సందర్భంలో, అలహాబాద్ హైకోర్టు వాదనలు విని తీర్పు వెలువరించక అసాధారణ జాప్యం చేసిన విషయం సుప్రీంకోర్టు దృష్టికి తీసుకపోగా, ఏదేని హైకోర్టు న్యాయమూర్తి వాదనలు ముగిసిన కాలం నుండి ఆరు నెలల్లోగా తీర్పు చెప్పక పోయినట్లయితే, సంబంధిత ప్రధాన న్యాయమూర్తి ఆ కేసును మరో న్యాయమూర్తికి కేటాయించాలని ఉత్తర్వు లిచ్చింది. ఆ న్యాయమూర్తి వాదనలు విని తీర్పు చెప్పాలి. ఇంతవరకు బాగానే ఉంది కానీ, మరో న్యాయమూర్తి ముందు మరోసారి తాజాగా వాదనలు అంటే, కక్షిదారులకు ఖర్చుతో కూడుకున్న పని.

### తీర్పు వెల్లడి కుదరకపోతే..

ఉదాహరణకు గుజరాత్ హైకోర్టు వెలువరించిన ఒక తీర్పును సుప్రీంకోర్టు ముందుకు కక్షిదారుడు తీసుకుని వెళ్లాడు. ఆ వివరాల్లోకి వెళితే, గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి 2023 మార్చి 1న ఒక కేసులో వాదనలు విని ఈ కేసు 'కొట్టివేయబడింది' అంటూ ముగించారు. కానీ కేసును కొట్టివేయడానికి గల కారణాలతో కూడిన తీర్పు వెలువరించే తేదీ విషయం ప్రస్తావించలేదు. తీర్పును కోర్టులో నూ డిక్టేట్ చేయలేదు. ఇదిలా ఉండగా, దాదాపు సంవత్సరం తర్వాత అనగా 2024 ఏప్రిల్ 30 తేదీన కక్షిదారుడికి కారణాలతో కూడిన తీర్పు సాఫ్ట్ కాపీ హైకోర్టు ద్వారా అందించబడింది. అయితే అందులోని తీర్పు తేదీ 2023 మార్చి 1వ తేదీగా ఉంది. కక్షిదారుడు చెప్పిన ఈ వాదనలో నిజా నిజాలు తెలుసుకోడానికి సుప్రీంకోర్టు గుజరాత్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ నుండి నివేదిక తెప్పించుకుని పరిశీలించింది. అంతేకాకుండా 2023 మార్చి 1 తేదీకి సంబంధించి వీడియో రికార్డ్ చేయబడిన కోర్టు ప్రొసీడింగ్స్‌ను కూడా పరీక్షించి, పాత తేదీతో తీర్పును ఏప్రిల్ 30న వెలువరించినట్లు నిర్ధారించింది.

### తీర్పు వెల్లడిలో జాప్యం ఉల్లంఘనే...

దీంతో సుప్రీంకోర్టు ఆ ఆక్షేపిత తీర్పును పక్కకు పెడుతూ, కేసును తాజాగా విచారించి తీర్పు ఇవ్వటానికి మరో న్యాయమూర్తికి కేటాయించాల్సిందని ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే హైకోర్టు కేసులోని వాదనలు ముగిసిన పిదప, సమయాభావం వల్లే, తీర్పులోని తుది ఫలితాన్ని మాత్రమే ప్రకటించాలనే అభిప్రాయానికి వచ్చినట్లయితే, కారణాలతో కూడిన పూర్తి తీర్పును రెండు నుండి ఐదు రోజుల్లో గా ప్రకటించాలని ఆదేశమిచ్చింది. లేదా తీర్పును రిజర్వు చేస్తూ, 6 నెలల్లోగా పూర్తి తీర్పును వెలువరించాలని పేర్కొంది. ఒకవేళ ఇలా జరగకపోతే కక్షిదారులకు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ద్వారా ఒసగిన హక్కును కోర్టు ఉల్లంఘన చేసినట్లవుతుందని అభివర్ణించింది. పైగా హైకోర్టులకు గతంలోనే మార్గదర్శకాలను నిర్దేశించినప్పటికీ మరోసారి గుర్తు చేస్తున్నామని ఒక తీర్పులో ఆవేదన వ్యక్తపరచింది.


### వ్యక్తిగత అభిప్రాయాలు వ్యక్తపరచవద్దు!

ఇక కొందరు న్యాయమూర్తులు కేసుల విచారణ సందర్భంలో బహిరంగంగా అనవసర, అభ్యంతరకర వ్యాఖ్యానాలు చేస్తూ ప్రజల దృష్టిలో చిన్న చూపుకు గురవుతున్నారు. ఒక హైకోర్టు న్యాయ మూర్తి ఒక కేసు విచారణ సందర్భంలో, భారత దేశంలోని ఒక భూభాగాన్ని పాకిస్తాన్‌గా అభివర్ణించారు. ఈ వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రతిస్పందిస్తూ హైకోర్టు న్యాయమూర్తులు మాట్లాడే ప్రతి మాట ప్రజలకు కోర్టు ప్రొసీడింగ్స్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా చేరుతుందని, ఒక మతాన్ని లేదా ఒక ప్రాంతాన్ని పక్షపాత వైఖరితో మాట్లాడటం భావ్యం కాదని సలహా ఇచ్చింది. అలాగే ఒక హైకోర్టు న్యాయమూర్తి యువతుల లైంగిక ప్రవర్తనపై తన వ్యక్తిగత అభిప్రాయాన్ని తీర్పులో ప్రస్తావించగా, న్యాయమూర్తులు తీర్పుల్లో కేసుకు సంబంధం లేని తమ వ్యక్తిగత అభిప్రాయాలు పేర్కొ నడం సముచితం కాదని సుప్రీంకోర్టు ఆ హైకోర్టు తీర్పును తోసిపుచ్చింది. అయితే ఈ వ్యాఖ్యలు కేసుకు సంబంధించిన ఆరోగ్యకరమైన వ్యాఖ్యలు అయితే ఎవరూ తప్పు పట్టవలసిన అవసరం లేదని పేర్కొనింది.

### అర్థమయ్యే విధంగా తీర్పు ప్రతి ఉండాలి!

అదే విధంగా, ప్రతి విషయానికి ప్రభుత్వ అధికారులను కోర్టు ముందు హాజరు కావాల్సిందిగా ఆదేశాలివ్వటం, తద్వారా ప్రభుత్వ అధికారుల రోజువారీ కార్యకలాపాలకు భంగం కలగచేయటం తగదని, అత్యవసరమైతేనే హాజరుకు ఆదేశాలివ్వాలని కోర్టుల తీర్పులు ఉన్నాయి. అలాగే కోర్టులు వెలువరించిన తీర్పు కక్షిదారుడికి అర్థమయ్యే విధంగా ఉండాలే తప్ప, డాంబికమైన ఇంగ్లిషు భాష కాదని గౌరవ సర్వోన్నత న్యాయస్థానం నొక్కి వక్కాణించింది. ఇంగ్లిషు భాషపై పట్టు లేకుండానే ప్రతి ఒక్కరూ జస్టిస్ కృష్ణయ్యర్‌ను అనుకరించాలనుకోవడం లేదా పోటీపడటం ఏ విధంగానూ హర్షించదగిన విషయం కాదు. చివరకు ఆ తీర్పు న్యాయమూర్తులకే అర్థం కాని విధంగా తయారవుతుందని కోర్టుల తీరు తెన్నులను పరిశీలించే వారి అభిప్రా యం. ఒక మహిళా న్యాయవాది ఉన్నత న్యాయస్థా నం ఇచ్చిన తీర్పుపై ప్రస్తావిస్తూ తాను ఆ తీర్పును అర్థం చేసుకోవడానికి ఒక ఇంగ్లిష్ ప్రొఫెసర్‌ను అద్దెకు నియమించుకోవాల్సి ఉంటుందని, ఒక్కో వాక్యం ఫుల్ స్టాప్ అనేది లేకుండా ఒక పేజీ మొత్తంగా ఉందని వ్యాఖ్యానించిందట. అందుకే కో ర్టులు వెలువరించిన తీర్పు ఇరుపక్షాలను అయోమయానికి గురి చేయకుండా స్పష్టతతో కూడినదై ఉం డాలని, మితిమీరిన జాప్యం ఉండొద్దని ప్రతి కక్షిదారుడు కోరుకోవడంలో మరో ఆలోచన ఉండకూడదు.

# బెటాలియన్ ఉద్యోగుల కష్టాలు అర్థం చేసుకోవాలి!



తెలంగాణ పోలీస్ బెటాలియన్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు రోడ్ల మీదికి వచ్చి నిరసన తెలియజేయడం దేశంలో పెద్ద చర్చనీయాంశం అయింది. సాధారణంగా యూనిఫామ్ ధరించిన ఉద్యోగులు బహిరంగంగా నిరసన తెలియజేయకూడదు. కానీ వారు చేశారు.. దీంతో 8వ బెటాలియన్ ఉద్యోగులు నిరసన తెలియజేయడానికి కారణమైన 29 మంది ఉద్యోగులను సస్పెండ్ చేయడం, పదిమందిని సర్వీసు నుండి రిమూవ్ చేయడంతో బెటాలియన్ ఉద్యోగుల్లో, వారి కుటుంబ సభ్యుల్లో, ఆందోళన, అసంతృప్తి, ఆగ్రహం తారాస్థాయికి చేరడంతో కుటుంబ సభ్యులు రోడ్ల మీదకు వచ్చి రోడ్లను దిగ్బంధం చేశారు. శాంతి భద్రతలు అదుపు తప్పితే-అదుపులో పెట్ట వలసిన పోలీసులకు స్పెషల్ పోలీసు ఉద్యోగుల కుటుంబ సభ్యుల నిరసనలు, రోడ్లను జామ్ చేయడం వంటి చర్యలు తలనొప్పిగా మారాయి. అయితే స్పెష ల్ పోలీసు వారి భార్యలకు, లోకల్ పోలీస్ అధికారులకు మధ్య జరిగిన సంభాషణను సోషల్ మీడి యా గోరంతలు కొండంతలుగా చేసి తాత్కాలిక ఆనందం పొందాలని ప్రయత్నం చేయడం క్షంతవ్యం కాదు.

ఈ విజ్ఞత ఉండాలి!

ప్రతీ మనిషి కష్టాలకు బాధపడతాడు. సుఖాలకు సంతోషిస్తాడు. ప్రభుత్వ ఉద్యోగాలు చేసే వారి విషయంలో ఇదే సూత్రం వర్తిస్తుంది. కొన్ని ఉద్యోగాలు చేయడం కష్టంగా ఉంటుంది. మరికొన్ని ఉద్యోగాలు చేయడం సులభంగా ఉంటుంది. కొన్ని ఉద్యోగాలకు ఒత్తిడి ఉంటుంది. కొన్ని ఉద్యోగాలకు పనే ఉండదు. సరిహద్దుల్లో దేశ రక్షణ బాధ్యతలు చూసే ఉద్యోగుల కష్టాలతో మిగతా ఉద్యోగుల కష్టాలను పోల్చడానికి వీలు ఉండదు. దేశం వారికి జీతాలు, పెన్షన్ ఇతర సౌకర్యాలు ఇస్తుంది కదా అని ఒక వాక్యంతో సరిపెడితే అది విజ్ఞత అనిపించుకోదు. దేశ రక్షణ, శాంతి భద్రతల రంగాల్లో పనిచేసే ఉద్యోగులకు ప్రత్యేక సర్వీస్ రూల్స్ ఉంటాయి. ఆ సర్వీసు రూల్స్‌ను అతిక్రమించే ఏ ఉద్యోగి అయినా శిక్షకు అర్హుడే!

పోలీసుల కష్టం అర్థం కాలేదా?

అయితే ఈ మొత్తం ఉదంతాన్ని పరిశీలిస్తే, డ్యూటీల విషయంలో స్పెషల్ పోలీసుల కష్టాలను మానవతా దృష్టితో పోలీసు ఉన్నతాధికారులు అర్థం చేసుకోవడంలో విఫలమయ్యారు. చాలా రోజులు కుటుంబా న్ని వదిలి, బయట ఉండడం, బయట రాష్ట్రాలకు డ్యూటీ నిమిత్తం పంపినప్పుడు కనీస వసతులు కల్పించకపోవడం, ఆరోగ్య సంబంధమైన విషయాలతో బాధపడుతున్న వారిని సరైన రీతిలో ఉన్నతాధికారులు ట్రీట్ చేయకపోవడం, తమ పిల్లల చదువులకు బెటాలియన్‌లో సరైన విద్యా సౌకర్యాలు లేకపోవడం ఇత్యాది విషయాలన్నీ బెటాలియన్ ఉద్యోగులలో అసంతృప్తికి కారణమయ్యాయని చెప్పాలి. ఏ ఉద్యోగి అయినా తన కష్టాన్ని ఇతర ఉద్యోగుల కష్టాలతో పోల్చుకుని, తాను ప్రయోజనం, సౌకర్యాలను పొందాలని కోరుకుంటాడు. ఇది ప్రకృతి సూత్రం. దీన్ని ఎవరూ తృణీకరించలేరు. ఉన్నత అధికారులు అనేక సౌకర్యాలతో, సుఖమైన జీవితంతో సాటి ఉద్యోగులతో సేవలు చేయించుకుంటూ, దర్జాగా జీవి తాన్ని గడుపుతూ ఉంటే... సదరు అధికారులపై కింది ఉద్యోగులకు అసంతృప్తి, ఆగ్రహం పెల్లుబుకుతాయి. 'యద్య దాచరది శ్రేష్ఠః' అని గీతాచార్యుడు చెప్పిన భగవద్గీత శ్లోకాన్ని అర్థం చేసుకుంటే ఉన్నత అధికారుల నిజాయితీ, విద్యుక్త ధర్మం పట్ల నిష్ఠ, కింది ఉద్యోగుల పట్ల సమరసతా భావన వంటి విషయాలు కింది స్థాయి ఉద్యోగుల మానసిక స్థితిపై ప్రభావాన్ని చూపిస్తాయి.

పోలీసులు బానిసలు కారు..

చాలామంది ఉన్నత ఉద్యోగులలో బ్రిటిష్ అధికారుల ఆలోచనా భావనల పరంపర వాసనలు ఇంకా తొలగిపోలేదు. ఈ భావనల స్వరూపమే స్పెషల్ పోలీసు కుటుంబ సభ్యులను రోడ్ల మీదికి తెచ్చిందని చెబితే అతిశయోక్తి కాదేమో! ఒకప్పుడు స్పెషల్ పోలీసు ఉద్యోగాలకు ఎనిమిదవ తరగతి, పదవ తరగతి పాసైన వాళ్లు మాత్రమే ఎన్నికయ్యేవారు. వారికి చదువు తక్కువ కాబట్టి పై అధికారులు ఏ పనులు చెప్పినా బుద్ధిగా, బాధ్యతాయుతంగా చేసేవారు. ప్రస్తుతం పోలీసు ఉద్యోగాలకు వచ్చేవారు బాగా చదువుకున్నవారు. తమ వ్యక్తిత్వాలను కాపాడుకోవాలని ప్రస్తుతం స్పెషల్ పోలీస్ ఉద్యోగుల ఆలోచన తీరు ఉంది. దీనిని ఉన్నత అధికారులు దృష్టిలో ఉంచుకొని ఇటువంటి సమస్యలు భవిష్యత్తులో తలెత్తకుండా, పోలీసు వ్యవస్థపై సామాన్య ప్రజలకు నమ్మకం పోకుండా చూడాల్సిన బాధ్యత ఉంది.

వారితోనూ పోల్చుకుంటే..

స్పెషల్ పోలీసు ఉద్యోగుల కష్టాలను ప్రభుత్వం సానుకూల దృష్టితో ఆలోచించి, వారి కోరికలను తగిన రీతిలో నెరవేర్చవలసిన బాధ్యత కూడా ఉంది. ఇదే సంద ర్భంలో మాతో డ్యూటీకి సంబంధం లేని పనులను గ్రౌండ్‌లో చేయిస్తున్నారని కొందరు ఉద్యోగులు వీడియోలు తీసి పంపడం కూడా తప్పు. వీరు పొలాల్లో పని చేసే రైతులు, రైతు కూలీలు, బేల్దారి పనులు చేసే కార్మికుల కష్టాలను బేరీజు వేసుకుని ఆచితూచి మాట్లాడవలసి ఉంటుంది. వాస్తవంగా ఎంతో పెద్ద చదువులు చదువుకొని, ఉద్యోగం రాక దేశంలో యువత అనేక బాధలను ఎదుర్కొంటున్నారు. వీరి జీవితాలతో ఉద్యోగా లు పొందిన వారు అనుభవిస్తున్న సౌకర్యాలను కంపేర్ చేసుకోవాలి. ఇదే సందర్భంలో సమసమాజ నిర్మాణానికి మావోయిస్టు ఉద్యమాన్ని నడుపుతూ, ప్రాణాలను తృణప్రాయంగా సమాజానికి సమర్పిస్తున్న వ్యక్తులను, దేశసేవకే తమ జీవితాలు అనుకుంటూ, జీవితాంతం బ్రహ్మచారులుగా కొనసాగే ఆర్ఎస్ఎస్ ప్రచారకులను దృష్టిలో ఉంచుకొని స్పెషల్ పోలీసులు తమ విద్యుక్త ధర్మం విషయంలో నిబద్ధతతో ఉంటే, ప్రభుత్వాలను నడిపే రాజకీయ నాయకులు దిగి వస్తారు.